RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 11 సంచిక : 95 మంగళవారం 18 - 11 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ

## సౌదీ బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం



**సౌదీకి అజారుద్దీన్ బృందం**

**మక్కా నుంచి మదీనాకు ప్రయాణిస్తున్న బస్సు ప్రమాదంలో 45 మంది మృతి**

**మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మంత్రివర్గం**

**అంత్యక్రియల కోసం ఒక్కో కుటుంబం నుంచి ఇద్దరిని సౌదీకి పంపించాలని నిర్ణయం**

సౌదీ అరేబియాలో జరిగిన బస్సు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం రూ. 5 లక్షల పరిహారం అందజేయాలని నిర్ణయించింది. ఈ మేరకు మంత్రివర్గం తీర్మానించింది. మక్కా నుంచి మదీనాకు - మిగతా 2 లో

### ప్రజాపాలన వారోత్సవాల తరువాత

# స్థానిక సంస్థల ఎన్నికలు!

- స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర మంత్రివర్గం బిగ్ అప్‌డేట్
- డిసెంబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు తెలంగాణ ప్రజాపాలన వారోత్సవాలు
- వీలైనంత తర్వగా లోకల్ బాడీ ఎలక్షన్స్ నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయం
- జూబ్లీహిల్స్ ఎన్నికల్లో భారీ విజయం సాధించిన దరిమిలా.. అదే ఉత్సాహంతో లోకల్ బాడీ ఎలక్షన్స్‌కు వెళ్లాలని ప్రభుత్వం ఫిక్స్



తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర మంత్రివర్గం బిగ్ అప్‌డేట్ ఇచ్చింది. డిసెంబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు తెలంగాణ ప్రజాపాలన వారోత్సవాలు నిర్వహించాలని తీర్మానించిన కేబినెట్.. ఆ తరువాత స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. సోమవారం నాడు రాష్ట్ర సచివాలయంలో మంత్రివర్గం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అనేక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై డిస్కషన్ నడిచినట్లు సమాచారం. - మిగతా 2 లో

## సౌదీ ప్రమాద ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి




**సౌదీ అరేబియాలో భారత యాత్రికుల బస్సుకు ఘోర ప్రమాదం**

**డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో 42 మంది సజీవ దహనం**

**మృతుల్లో హైదరాబాద్ మల్లేపల్లికి చెందిన 16 మంది ఉన్నట్లు సమాచారం**

**ఘటనపై స్పందించిన సీఎం రేవంత్.. సహాయక చర్యలకు ఆదేశం**

## ఐబొమ్మ నిర్వాహకుడి అరెస్ట్ సజ్జనార్‌కు పవన్ కల్యాణ్ అభినందనలు

- ఐబొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడిని అరెస్ట్ చేయడంపై పవన్ కల్యాణ్ స్పందన
- పైరసీ వల్ల చిత్ర పరిశ్రమ తీవ్రంగా నష్టపోతోందని ఆందోళన
- బెట్టింగ్, పొంజీ స్కీమ్‌లపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ చర్యలనూ కొనియాడిన పవన్
- ఈ చర్యలు భారత సినీ పరిశ్రమకు మేలు చేస్తాయని వ్యాఖ్య



ప్రముఖ పైరసీ వెబ్‌సైట్లు 'ఐబొమ్మ', 'బప్పం టీవీ' నిర్వాహకుడు ఇమ్మడి రవిని అరెస్ట్ చేసిన హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులను, నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్‌ను ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందించారు. చిత్ర పరిశ్రమకు తీవ్ర నష్టం కలిగిస్తున్న పైరసీపై ఉక్కుపాదం మోపడం స్వాగతించదగ్గ పరిణామమని ట్వీట్ చేశారు."సినిమా పైరసీ ముఠాను అరెస్ట్ చేసిన హైదరాబాద్ పోలీసులకు, సిటీ కమిషనర్ వీసీ సజ్జనార్ కి అభినందనలు. డబ్బుల రూపంలోనే కాదు, సృజనాత్మకతనూ పెట్టుబడిగా పెట్టి నిర్మించే సినిమాలను విడుదలైన రోజునే - మిగతా 2 లో

## నేను తిరిగి వస్తా బంగ్లా గడ్డపై న్యాయం చేస్తా




**బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా**

**కోర్టు తీర్పును తాను లెక్కచేయనన్న షేక్ హసీనా**

**యూనస్ ప్రభుత్వం తన పార్టీని నాశనం చేయాలని చూస్తోందని ఆరోపణ**

**తనపై వచ్చిన మానవ హక్కుల ఉల్లంఘన ఆరోపణలు అవాస్తవం**

**తిరిగి బంగ్లాదేశ్‌కు వెళ్లి న్యాయం చేస్తానని భరోసా**

# సౌదీ అరేబియాలో ఘోర బస్సు ప్రమాదం

- మక్కా నుంచి మదీనా వెళ్తుండగా ఈ దుర్ఘటన
- 42 మంది భారత యాత్రికుల సజీవ దహనం
- ప్రమాదంలో 45 మంది హైదరాబాదీలు మృతి
- మృతుల్లో 20 మంది మహిళలు, 11 మంది చిన్నారులు
- డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ప్రమాదం
- మృతులంతా హైదరాబాదీలేనని హజ్ కమిటీ ప్రకటన
- మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన 18 మంది ఉన్నారని అధికారిక ప్రకటన
- ఉమ్రా యాత్ర ముగించుకుని మదీనా వెళ్తుండగా బస్సు, ట్యాంకర్ ఢీ
- మృతుల సంఖ్యను ధృవీకరించిన తెలంగాణ హజ్ కమిటీ
- హైదరాబాద్ విద్యానగర్‌కు చెందిన కుటుంబంలో తీరని శోకం



సౌదీ అరేబియాలో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. భారతీయ యాత్రికులతో ఉన్న బస్సును డీజిల్ ట్యాంకర్ ఢీకొనడంతో 45 మంది సజీవ దహనమైనట్లు తెలుస్తోంది. మృతుల్లో అందరూ హైదరాబాద్ వాసులే. మక్కా నుంచి మదీనా వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు తెలిపార్ను. మృతుల్లో 20 మంది మహిళలు, 11 మంది చిన్నారులు ఉన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 46 మంది ఉండగా, ఒకరు మాత్రం ప్రాణాలతో బయపడ్డారు.భారత కాలమాన ప్రకారం సోమవారం తెల్లవారుజామున 1:30 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. - మిగతా 2 లో

## సౌదీ బస్సు ప్రమాదంపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, జగన్ ప్రగాఢ సానుభూతి



**సౌదీ అరేబియాలో ఉమ్రా యాత్రికుల బస్సు ప్రమాదం**

**మృతుల్లో అత్యధికులు తెలంగాణ వాసులుగా వెల్లడి**

**సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి**

**మాజీ సీఎం జగన్, మంత్రి లోకేశ్, షర్మిల సంతాపం**

**మృతదేహాలను రప్పించాలని కేంద్రానికి షర్మిల విజ్ఞప్తి**

సౌదీ అరేబియాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో తెలంగాణకు చెందిన పలువురు ఉమ్రా యాత్రికులు మరణించడం పట్ల ఆంధ్రప్రదేశ్ రాజకీయ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సహా పలువురు నేతలు మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు.ఈ ఘటనపై సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా స్పందించారు. "పవిత్ర ఉమ్రా యాత్రలో తెలంగాణకు చెందిన మన సోదర సోదరీమణులు మరణించారన్న వార్త నన్ను తీవ్రంగా కలచివేసింది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ప్రార్థిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు.మదీనా సమీపంలో జరిగిన ఈ ప్రమాదంలో 42 మంది భారతీయులు మరణించడం హృదయ విదారకమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. మృతుల్లో ఎక్కువ మంది హైదరాబాద్ వాసులు కావడం బాధాకరమని, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి - మిగతా 2 లో

# 19న 'అన్నదాత సుఖీభవ' డబ్బులు జమ

- ఏపీ రైతులకు శుభవార్త
- అన్నదాత సుఖీభవ కింద రెండో విడతలో 46 లక్షల మంది రైతులకు లబ్ధి
- కడప జిల్లా కమలాపురంలో నిధులు విడుదల చేయనున్న సీఎం
- కేంద్రం రూ.2 వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు కలిపి మొత్తం రూ.7 వేలు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి
- అన్నదాత సుఖీభవ కింద రెండో విడతలో మొత్తం 46 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది
- కేంద్ర ప్రభుత్వ కిసాన్ సమ్మాన్ పథకం ద్వారా ప్రతి సంవత్సరం మూడు విడతల్లో 6 వేల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ



ఏపీ రైతులకు గుడ్‌న్యూస్. ఈనెల 19న అన్నదాత సుఖీభవ రెండో విడత నిధుల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. కడప జిల్లా కమలాపురంలో నిర్వహించే కార్యక్రమంలో సీఎం చంద్రబాబు ఈ నిధులను విడుదల చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా అదేరోజు పీఎం కిసాన్ నిధులు విడుదల చేయనుంది. కేంద్రం రూ.2 వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు కలిపి మొత్తం రూ.7 వేలు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. అన్నదాత సుఖీభవ కింద రెండో విడతలో మొత్తం 46 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది.రైతుకు ఆర్థిక భరోసా కల్పించటం, సాగుకు ప్రభుత్వం నుంచి సాయం అందించేందుకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా 'పీఎం కిసాన్- అన్నదాతా సుఖీభవ' పథకాన్ని అమలు చేసిన విషయం తెలిసిందే. ఈ పథకంలో భాగంగా ఒక్కో రైతుకు మూడు విడతల్లో ఏడాదికి 20వేల రూపాయల నగదు వారి ఖాతాలో జమ కానుంది. ఏడాదికి కేంద్రం ఇచ్చే రూ.6 వేల సాయంతో కలిపి రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.14 వేలు ఇవ్వనుంది. మొదటి, రెండో విడతల్లో 5 వేలు చొప్పున, మూడో విడత 4 వేల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం - మిగతా 2 లో

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
మంగళవారం 18 - 11 - 2025

# సంపాదకీయం

## 2025: మహిళా ఓటరు మహత్యం



'పచ్చీస్ సే తీస్, నరేంద్ర ఔర్ నితీశ్' అన్న ఎన్డీయే నినాదాన్ని బిహార్ ప్రజలు నిజం చేశారు. ఎంతగా అంటే, ఎన్నికల సర్వేలకు, ఎగ్జిట్ పోల్స్‌కు అందనంత. ఈ సర్వేలన్నీ అంచనావేసిన కనిష్ఠసంఖ్యకు మరో వందసీట్లు ఎక్కువే బిహారీలు ఎన్డీయేకు ఇచ్చారు. మహాగఠ్బంధన్‌కు దాని కనిష్ఠంలో సగం కోతపెట్టారు. నితీశ్ మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారా? అన్నచర్చ ఎప్పటిలాగానే సాగుతోంది. నితీశ్ పార్టీకంటే బీజేపీ ఓ గుప్పెడు సీట్లు ఎక్కువ తెచ్చుకోవడం, చెరో నూటొక్కస్థానాలకూ పోటీపడినా, బీజేపీ స్ట్రైక్‌రేట్ ఎక్కువగా ఉండటం వల్ల ఈ చర్చ సహజం. బీజేపీ పెద్దలు ఎన్నోసార్లు సవినయంగా నితీశ్ నాయకత్వంలోనే తాము నడుస్తున్నామని చెప్పుకున్నా, రాష్ట్రాన్ని స్వయంగా ఏలాలన్న ఉత్సాహం రాష్ట్రస్థాయి నాయకులకు ఉండటం వారితో కొన్ని అనవసరపు వ్యాఖ్యలు చేయిస్తోంది. గతంలో, దీనికి సగం స్థానాలున్న నితీశ్‌ను గద్దెమీదే ఉంచిన బీజేపీ, ఈమారు కేంద్రంలో ఊతాన్ని కూడా ఇస్తున్న స్థితిలో కొత్త విన్యాసాలేమీ జరగకపోవచ్చు. నితీశ్ ఇమేజ్‌తో పోటీపడగల నేత బిహార్‌లో లేకపోవడం బీజేపీకి పెద్ద లోటు. సమీపగతంలోనే పలుమార్లు ప్లేట్లు ఫిరాయించిన నితీశ్‌ను బిహారీలు ఇంతగా నెత్తినపెట్టుకోవడం ఆశ్చర్యం. ఒకే ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఇరవైయేళ్ళుగా అధికారంలో కొనసాగడం విశేషం. యాదవేతర ఓబీసీ కులాలు, మహాదళితులు, పస్మందా ముస్లింలకు ఆయన ఆధిపత్య కులాలనుంచి తమను కాపాడగల నాయకుడు. బీజేపీతో చేయి కలిపిన ముస్లిం పరిరక్షకుడు. అగ్రకులాల దృష్టిలో ఆయన హిందూత్వవాది. శాంతిభద్రతల పరిరక్షకుడనీ, మహిళాపక్షపాతి అనీ పేరుంది. దీనికితోడు, సరిగ్గా ఎన్నికలు ప్రకటించిన నాడే దాదాపు కోటి నలభైలక్షలమంది మహిళలకు వారి బ్యాంక్ ఎకౌంట్లలో నేరుగా పదివేల రూపాయలు పడటంతో ఇక తిరుగులేకపోయింది. తాను మళ్ళీ రాగానే ప్రతీ మహిళకూ మొత్తం మూడులక్షలు ముట్టేట్టు చూస్తానని నితీశ్ హామీ ఇచ్చారు. నెలకు ఆరువేలరూపాయల సగటు ఆదాయం కూడా లేని రాష్ట్రంలో ఈ భారీ మనీట్రాన్స్‌ఫర్ మహిళలను ఎంత ప్రభావితం చేసిందో కళకళలాడిన ఆ పోలింగ్ బూత్‌లు ఎప్పుడో స్పష్టంచేశాయి.తాము అధికారంలోకి వచ్చిన ఇరవైరోజుల్లోనే ప్రతీ కుటుంబానికీ ఓ సర్కారీ కొలువు ఇస్తానన్న ఆర్జేడీ అధినేత తేజస్వి హామీ కూడా ఈ నమ్మకం ముందు వమ్ము అయింది. రాహుల్‌గాంధీకి బిహార్ ఫలితాలు పెద్ద పరాభవం. ఎన్నికలసంఘం తొలిగా ప్రయోగించిన 'సర్' ప్రభావం ఏ మేరకన్న చర్చ అటుంచితే, పోటీచేసిన స్థానాల్లో పదోవంతు మాత్రమే కాంగ్రెస్ గెలుచుకుంది. రాహుల్ ఓట్‌చోరీ ఆరోపణలు, ఓట్ అధికారయాత్రలు జనాన్ని ఆకర్షించాయి కానీ, ఓటు వేయించలేకపోయాయి. అంబానీ, అదానీల ఆవాహన వారికి పట్టలేదు. నితీశ్, మోదీలమీద చేయాల్సిన యుద్ధం ఎన్నికల సంఘం మీదకు మళ్లిపోవడంతో ప్రజలకు విషయం ఎక్కలేదు, ఫలితం దక్కలేదు. బీజేపీకి సంస్థాగతంగా ఉన్న అనేక బలాలు, బాహువులు బిహార్‌లో కాంగ్రెస్‌కు లేకపోవడం పెద్ద దెబ్బ. పదిహేనేళ్ళలో ఎన్నడూ లేనంత ఘోర పరాజయం పొందిన ఆర్జేడీపని ఇక సరి అంటున్నవారికి, తనకు బీజేపీ, జేడీయూలకంటే ఎక్కువ ఓట్లు వచ్చిన విషయాన్ని తేజస్వి సగర్వంగా గుర్తుచేయవచ్చు. ఓటువాటా తనకూ తగ్గలేదని కాంగ్రెస్ సైతం చెప్పుకోవచ్చు. కులాన్ని కాదు, కొత్త ఆలోచనలను, విధానాలను దృష్టిలో పెట్టుకొని ఓటువేయండి అంటూ, చదువు, ఉద్యోగం, వలసలు ప్రధాన ఎజెండాగా, ఆయా రంగాల్లో పేరున్న ప్రముఖులను అభ్యర్థులుగా నిలబెట్టిన ప్రశాంత్ కిషోర్ సర్వేలు ఊహించినకంటే ఘోరంగా చతికిలబడిపోయారు. ఆయన పార్టీ ప్రవేశం వల్ల, ప్రత్యక్షంగా గఠ్బంధన్‌కు నష్టం జరిగి, ఎన్డీయేకు పరోక్షంగా లబ్ధిచేకూరిందని ఓ వాదన. తనకుమారుడి పట్టాభిషేకం చూడాలన్న లాలూ కల నెరవేరలేదు. నితీశ్ అనారోగ్యం మీద అధిక ప్రచారం జరిగినా, కొంత వాస్తవమూ లేకపోలేదు. ప్రస్తుతానికి గద్దెనెక్కినా, ఒకటి రెండేళ్ళలో మిత్రపక్షానికి అప్పగించాల్సిందే. బిహార్ ఫలితాలు మోదీకి కదనోత్సాహాన్ని కలిగించాయి. సమరశంఖాన్ని పూరించి, బెంగాల్ మీద తక్షణమే దండయాత్ర ప్రకటించగల శక్తినిచ్చాయి.

# 19న 'అన్నదాత సుఖీభవ' డబ్బులు జమ

**మొదటిపేజీ తరువాయి** – అందించనుంది.కేంద్ర ప్రభుత్వ కిసాన్ సమ్మాన్ పథకం ద్వారా ప్రతి సంవత్సరం మూడు విడతల్లో 6 వేల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్న విషయం తెలిసిందే. నాలుగు నెలలకోసారి మొదటి విడుత ఏప్రిల్ – జూలై, రెండో విడత ఆగస్టు – నవంబర్, మూడో విడత డిసెంబర్ నుంచి మార్చిలోపు రూ.2 వేల చొప్పున జమ అవుతున్నాయి.కుటుంబంలో ఒకరికి మాత్రమే : కుటుంబంలో ఒకరికి మాత్రమే అన్నదాతా సుఖీభవ పథకం వర్తిస్తుంది. వెబ్‌ల్యాండ్‌లో రైతు ఆధార్ నంబర్ తప్పుగా ఉంటే రెవెన్యూ అధికారులను సంప్రదించి సరి చేసుకోవాలి. జాబితాలో రైతు పేరు లేకపోయినట్లయితే వ్యవసాయ కేంద్రాల్లో సహాయకులను సంప్రదించాలని అధికారులు సూచించారు.మరోవైపు రాష్ట్రంలోని కొందరు రైతులకు అన్ని అర్హతలు ఉన్నా అన్నదాత సుఖీభవ పథకం సొమ్ము జమ కావటం లేదు. పలు జిల్లాలో వేల మంది రైతులకు సాంకేతిక సమస్యలతో పథకం ఫలాలు అందలేదు. ఈకేవైసీ, బ్యాంకు అకౌంట్?లకు ఆధార్ అనుసంధానం కాకపోవడం, కొందరి ఖాతాలు వాడకంలో లేకపోవడం వంటి కారణాలతో ఈ పథకానికి దూరమవుతున్నారు. వీరికి అన్యాయం జరగకుండా ప్రభుత్వం మరో అవకాశం ఇచ్చింది. సమస్యలు సవరించుకున్న పత్రాలు సమర్పించిన వారికి అవకాశం కల్పించనున్నారు.

**గతంలో తిరస్కరణకు కారణాలు ఇవే :**

భూ యజమాని చనిపోతే పరిశీలన సమయంలో వారిని జాబితాల నుంచి తిరస్కరించారు. వారసులకు పాసుపుస్తకాల జారీలో జాప్యం జరుగుతోంది.

న్యాయపరమైన వివాదాలు, వెబ్‌ల్యాండ్‌లో నోషనల్ ఖాతాలు (పట్టా నంబరు ఇవ్వనివి)గా నమోదైన వాటిని తిరస్కరించారు.

సాగు భూమికి ఆధార్ అనుసంధానంలో తప్పులు జరిగాయి. వీటిని తహసీల్దార్లకు పంపారు. అక్కడ ఇంకా సమస్య పరిష్కారం కాలేదు.

నెలకు రూ.20 వేల కంటే ఎక్కువ జీతం పొందే ఉద్యోగులు తాజా, మాజీ ప్రజాప్రతినిధులు అర్హులు కారు.

ఆక్వా సాగు, వ్యవసాయేతర అవసరాలకు వాడే భూములకు పథకం వర్తింపజేయలేదు.

10 సెంట్లలోపు భూమి కలిగినవారూ అనర్హులే.

భూమి ఉన్న మైనర్లు కూడా అర్హులు కాదు.

ఈ–కేవైసీ చేయని కేసులకు ప్రయోజనాలు అందలేదు.

# సౌదీ అరేబియాలో ఘోర బస్సు ప్రమాదం

**మొదటిపేజీ తరువాయి** – మక్కా నుంచి మదీనాకు వెళ్తుండగా ముఫరహాత్? ప్రాంతంలో డీజిల్ ట్యాంకర్‌ను యాత్రికుల బస్సు ఢీకొట్టింది. దీంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ప్రమాదం జరిగినపుడు ఎక్కువ మంది గాఢనిద్రలో ఉన్నారు. సమాచారం అందిన వెంటనే సౌదీ అధికారులు, రక్షణ బృందాలను ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. గాయపడినవారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని, వారిని సమీప ఆసుపత్రుల్లో చేర్చామని అధికారులు వర్గాలు పేర్కొన్నాయి. మృతుల సంఖ్యను ధృవీకరించే పనిలో అధికారులు నిమగ్నమై ఉన్నారని సౌదీ వర్గాలు తెలిపాయి. అయితే, ఈ ప్రమాదం నుంచి ఓ వ్యక్తి బయటపడినట్లుగా తెలుస్తోంది.

**మోదీ దిగ్భ్రాంతి**

సౌదీ బస్సు ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సౌదీ అరేబియా అధికారులతో భారత సిబ్బంది నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు పేర్కొన్నారు. రియాద్, జెద్దాలోని భారత రాయబార కార్యాలయాలు సహాయక చర్యలు చేపడుతున్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు.

**స్పందించిన విదేశాంగ మంత్రి**

ఈ దుర్ఘటనపై విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ స్పందించారు. ప్రభావిత కుటుంబాలకు రియాద్‌లోని భారత రాయబార కార్యాలయం, జెద్దాలోని కాన్సులేట్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నాయని ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామని అలాగే గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు.భారత ప్రభుత్వం, ముఖ్యంగా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, సౌదీలోని భారత రాయబార కార్యాలయం ఈ ఘటనపై పూర్తి వివరాలను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. మృతులు, గాయపడిన వారి వివరాలను సేకరించి వారి



కుటుంబాలకు సమాచారం అందించేందుకు సౌదీ అధికారులతో సమన్వయం చేసుకుంటోంది. మరోవైపు పోలీసులు ప్రమాదానికి గల కారణాలు ఏంటనే దానిపై విచారణ జరుపుతున్నారు. మరోవైపు మృతుల్లో తెలంగాణ, హైదరాబాద్ వాసులు ఉండటంతో వారు ఏ ఏజెన్సీ ద్వారా యాత్రకు వెళ్లారు తెలుసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు.ఈ ప్రమాదం డ్రైవర్ అశ్రద్ధ వల్ల జరిగిందా ? రోడ్డు పరిస్థితులు కారణమా ? అన్నకోణంలో అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ ఘటనలో ప్రమాదానికి గురైన బస్సు పూర్తిగా దగ్ధమైందని, బాధితులను గుర్తించడం చాలా సవాలుగా మారిందని అధికారులు పేర్కొన్నారు. అయితే ప్రమాదానికి గల కారణాలపై ఇంకా ఎలాంటి అధికార ప్రకటన వెలువడలేదు.ఇదిలా ఉండగా ఈ ప్రమాదం ఉమ్రా యాత్రలో భద్రతా ప్రమాణాలపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. 'సౌదీ అరేబియా ప్రతి సంవత్సరం లక్షలాది మంది యాత్రికులు వస్తుంటారు. కానీ రోడ్డు ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయి. 2023లో కూడా ఇలాంటి ఒక ప్రమాదంలో 20 మంది యాత్రికులు మరణించారు. రోడ్డు భద్రతా మార్గదర్శకాలు జారీ చేస్తూ, ట్రావెల్ ఏజెంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలి. కాగా ఈ దుర్ఘటన యాత్రికుల భద్రతను మరింత పెంచాలి' అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# నేను తిరిగి వస్తా.. బంగ్లా గడ్డపై న్యాయం చేస్తా

**మొదటిపేజీ తరువాయి** – బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, అవామీ లీగ్ అధినేత్రి షేక్ హసీనా తనపై రానున్న కోర్టు తీర్పును తాను ఏమాత్రం పట్టించుకోనని స్పష్టం చేశారు. తన పాలనలో మానవ హక్కుల ఉల్లంఘనలు జరిగాయంటూ వస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవమని కొట్టిపారేశారు. అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ తీర్పు వెలువరించనున్న నేపథ్యంలో ఆమె తన మద్దతుదారుల కోసం ఒక ఆడియో సందేశాన్ని విడుదల చేశారు.ప్రస్తుతం ఢిల్లీలో తలదాచుకుంటున్న హసీనా, నోబెల్ గ్రహీత మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. యూనస్ ప్రభుత్వం తన పార్టీ అయిన అవామీ లీగ్‌ను పూర్తిగా నాశనం చేయాలని కుట్ర చేస్తోందని ఆరోపించారు. "అవామీ లీగ్ ప్రజల నుంచి పుట్టింది తప్ప, అధికార దురాక్రమణదారుల జేబుల్లోంచి రాలేదు" అని ఆమె వ్యాఖ్యానించారు.గతేడాది తన ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా హింసాత్మక నిరసనలు చెలరేగడంతో షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేసి దేశం విడిచి పారిపోయిన విషయం తెలిసిందే. ఆ తర్వాత యూనస్ నేతృత్వంలో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం ఆమెపై మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడ్డారని ఆరోపణలు మోపింది. విచారణకు హాజరు కావాలని ఢాకా కోర్టు ఆదేశించినా ఆమె పట్టించుకోలేదు.తన మద్దతుదారులు ఆందోళన చెందవద్దని కోరిన హసీనా, "నేను బతికే ఉన్నా. మళ్లీ ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తాను. బంగ్లాదేశ్ గడ్డపైనే న్యాయం చేస్తాను" అని అన్నారు. పది లక్షల మంది రోహింగ్యాలకు ఆశ్రయం కల్పించిన తనపై ఇలాంటి ఆరోపణలు చేయడం హాస్యాస్పదమని ఆమె పేర్కొన్నారు. ఇలాంటి కోర్టు తీర్పులు తనను ఆపలేవని, సమయం వచ్చినప్పుడు అన్నింటికీ లెక్కలు చెల్లిస్తామని ధీమా వ్యక్తం చేశారు.



# సౌదీ బస్సు ప్రమాదంపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, జగన్ ప్రగాఢ సానుభూతి

**మొదటిపేజీ తరువాయి** – తెలియజేస్తున్నానని తెలిపారు.మాజీ సీఎం వైఎస్ జగన్ కూడా ఈ దుర్ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "సౌదీలో జరిగిన ప్రమాదం గురించి తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాను. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ కష్ట సమయంలో మృతుల కుటుంబాలకు నా ప్రార్థనలు ఉంటాయి" అని జగన్ పోస్ట్ చేశారు.అదేవిధంగా మంత్రి నారా లోకేశ్, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూడా ఈ ఘటనపై విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు అవసరమైన సహాయం అందించాలని, మృతదేహాలను గౌరవప్రదంగా స్వదేశానికి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని షర్మిల కోరారు.

# ఐబొమ్మ నిర్వాహకుడి అరెస్ట్ సజ్జనార్ కు పవన్ కల్యాణ్ అభినందనలు

**మొదటిపేజీ తరువాయి** – ఇంటర్నెట్ లో పోస్ట్ చేస్తున్న ముఠాల వల్ల చిత్ర పరిశ్రమ తీవ్రంగా నష్టపోతోంది. సినిమా విడుదలే ఒక మహా యజ్ఞంగా మారిపోయిన తరుణంలో పైరసీ ముఠాలను కట్టడి చేయడం దర్శకనిర్మాతలకు సాధ్యం కావడం లేదు.పైరసీలో కీలకంగా ఉన్న ఐబొమ్మ, బప్పమ్ వెబ్ సైట్ల నిర్వాహకుడిని హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేసి, అతనితోనే వాటిని మూయించివేయడం స్వాగతించదగ్గ పరిణామం. పోలీసులకు సవాల్ విసిరే స్థాయికి పైరసీ ముఠాలు వచ్చిన తరుణంలో హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసు బృందం చేసిన ఆపరేషన్ విజయవంతమైంది. ఈ ఆపరేషన్లో భాగమైన పోలీసులకు, సిటీ కమిషనర్ వీసీసజ్జనార్ కు అభినందనలు తెలియచేస్తున్నాను.బెట్టింగ్ మాఫియా, పొంజీ స్కీమ్స్ లాంటివాటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి, వాటి వల్ల ప్రజలు ఏ విధంగా ఆర్థికంగా చితికిపోతున్నారో సజ్జనార్ చైతన్యపరుస్తున్నారు. ఆయనతో ఓ సందర్భంలో సమావేశమైనప్పుడు పొంజీ స్కీమ్స్ మూలంగా ప్రజలు ఆర్థికంగా ఏ విధంగా మోసానికి గురై నష్టపోతున్నారో వివరించారు. అలాగే బెట్టింగ్ యాప్స్ ను నియంత్రించేందుకు సజ్జనార్ చేపట్టిన కార్యక్రమం అన్ని రాష్ట్రాల్లోనూ కదలిక తీసుకువచ్చింది. ఆయన నేతృత్వంలో చేపట్టే చర్యలు కచ్చితంగా తెలుగు సినిమాకే కాదు యావత్ భారతీయ చిత్ర పరిశ్రమకు మేలు చేస్తాయి" అని పవన్ కల్యాణ్ వివరించారు.

# తెలంగాణ ప్రజాపాలన వారోత్సవాల తరువాత స్థానిక సంస్థల ఎన్నికలు!



**మొదటిపేజీ తరువాయి** – ఇప్పటికే ఎన్నికల నిర్వహణ ఆలస్యమైన నేపథ్యంలో ఇక ఆలస్యం చేయొద్దని.. వీలైనంత తర్వగా లోకల్ బాడీ ఎలక్షన్స్ నిర్వహించాలని నిర్ణయించింది మంత్రివర్గం. ప్రజాపాలన వారోత్సవాలు ముగిసిన తరువాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించింది. డిసెంబర్ 2వ వారంలో గానీ.. 3వ వారంలో గానీ ఈ ఎన్నికలు నిర్వహించనున్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో భారీ విజయం సాధించిన దరిమిలా.. అదే ఉత్సాహంతో లోకల్ బాడీ ఎలక్షన్స్‌కు వెళ్లాలని ప్రభుత్వం ఫిక్స్ అయ్యింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అవుతున్న నేపథ్యంలో తమ ప్రభుత్వం ప్రజల కోసం ఏం చేసిందనే విషయాన్ని ప్రజాపాలన వారోత్సవాల్లో వివరించాలని మంత్రివర్గం తీర్మానించింది. గ్రామ స్థాయిలో ప్రభుత్వ పథకాలను, ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రచారం చేసి.. లోక్‌బాడీ ఎన్నికల్లో జయకేతనం ఎగురవేయాలని నిర్ణయించింది. ఇప్పటికే జూబ్లీహిల్స్ విజయంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఫుల్ జోష్‌లో ఉన్నారు.. ప్రజాపాలన వారోత్సవాలతో గ్రామ స్థాయి కేడర్‌లో మరింత ఉత్సాహం నింపి స్థానిక ఎన్నికల్లో విజయ ఢంకా మోగించాలని భావిస్తున్నారు.

# సౌదీ ప్రమాద ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి



**మొదటిపేజీ తరువాయి** – సౌదీ అరేబియాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 42 మంది భారత యాత్రికులు సజీవ దహనమైన విషయం తెలిసిందే. ఉమ్రా యాత్ర ముగించుకుని మక్కా నుంచి మదీనాకు వెళుతున్న బస్సు, బదర్–మదీనా మధ్యలోని ముఫరహాత్ ప్రాంతంలో సోమవారం తెల్లవారుజామున 1:30 గంటలకు డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సుకు మంటలు అంటుకోవడంతో అందులో ఉన్న యాత్రికులు సజీవ దహనమయ్యారని ఇంగ్లిష్ మీడియా కథనాలు వెల్లడించాయి. మృతుల్లో 20 మంది మహిళలు, 11 మంది చిన్నారులు ఉన్నట్లు సమాచారం.ఈ దుర్ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంపై పూర్తి వివరాలు తెలుసుకోవాలని, కేంద్ర, సౌదీ ఎంబసీ అధికారులతో సమన్వయం చేసుకుని తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బాధితుల కుటుంబాలకు అండగా నిలిచేందుకు సచివాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సహాయం కోసం 79979 59754, 99129 19545 నంబర్లలో సంప్రదించాలని అధికారులు సూచించారు.మృతుల్లో హైదరాబాద్‌లోని మల్లేపల్లి బజార్ ఘాట్‌కు చెందిన 16 మంది యాత్రికులు ఉన్నట్లు తెలుస్తోంది. వీరంతా ఉమ్రా ట్రావెల్స్ ద్వారా యాత్రకు వెళ్లినట్లు ప్రాథమిక సమాచారం. ఈ వార్త తెలియడంతో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

# సౌదీ బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం



**మొదటిపేజీ తరువాయి** – యాత్రికులను తీసుకువెళుతున్న బస్సుకు ప్రమాదం జరిగిన దుర్ఘటనలో 45 మంది మృతి చెందిన విషయం విదితమే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం ఈ ఘటనపై తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసింది.ప్రభుత్వ ప్రతినిధి బృందంగా మంత్రి అజారుద్దీన్, మజ్లిస్ ఎమ్మెల్యే, మరియు మైనార్టీ విభాగానికి చెందిన ఒక అధికారి వెంటనే సౌదీ అరేబియాకు వెళ్లాలని మంత్రివర్గ సమావేశం నిర్ణయించింది.మరణించిన వారి కుటుంబ సభ్యుల అభీష్టం మేరకు మృతదేహాలను అక్కడే మత సంప్రదాయాల ప్రకారం అంత్యక్రియలు నిర్వహించడానికి, ఒక్కో బాధిత కుటుంబం నుంచి ఇద్దరు కుటుంబ సభ్యులను సౌదీ అరేబియాకు తీసుకువెళ్లడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# ఢిల్లీ పేలుడు ఘటనలో కొత్త అంశం... షూలో ట్రిగ్గర్ మెకానిజం!

**ఢిల్లీ ఎర్రకోట సమీపంలో కారు బాంబు పేలుడు**

**ఘటనలో 13 మంది మృతి, పలువురికి తీవ్ర గాయాలు**

**సూసైడ్ బాంబర్ షూలోనే ట్రిగ్గర్ ఉన్నట్లు ఎన్ఐఏ అనుమానం**

**దాడికి పాల్పడింది ప్రొఫెసర్, జైష్ ఉగ్రవాది ఉమర్ ఉన్ నబీ**

**వైట్ కాలర్ టెర్రర్ నెట్‌వర్క్‌పై కొనసాగుతున్న దర్యాప్తు**

ఢిల్లీలోని ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో నవంబర్ 10న జరిగిన కారు బాంబు పేలుడు కేసు దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ దాడిలో సూసైడ్ బాంబర్ తన 'షూ'లోనే ట్రిగ్గర్ మెకానిజం అమర్చుకుని ఉంటాడనే కోణంలో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) లోతుగా విచారణ జరుపుతోంది. ఈ ఘటనలో 13 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.నవంబర్ 10న సాయంత్రం రద్దీ సమయంలో హ్యుండాయ్ %ఱ%20 కారులో శక్తిమంతమైన పేలుడు పదార్థాలతో వచ్చిన ఉగ్రవాది, మెట్రో స్టేషన్ వద్ద తనను తాను పేల్చుకున్నాడు. అత్యంత సున్నితమైన 'మదర్ ఆఫ్ సాతాన్'గా పిలిచే ట్రైయాసిటోన్ ట్రైపెరాక్సైడ్‌ను ఈ దాడిలో వాడినట్లు అధికారులు భావిస్తున్నారు. ఈ పేలుడు తీవ్రతకు కారు తునాతునకలైంది.ఘటనా స్థలంలో డ్రైవర్ సీటు కింద దొరికిన ఓ షూ దర్యాప్తును కొత్త మలుపు తిప్పింది. ఈ షూ లోపల ఉన్న మెటల్ భాగాన్ని ట్రిగ్గర్‌గా వాడి ఉండవచ్చని ఎన్ఐఏ అనుమానిస్తోంది. కారు శకలాల మధ్య లభించిన ఓ చీలిన పాదం కూడా దాడి చేసిన ఉగ్రవాదిదేనని భావిస్తున్నారు. 2001లో రిచర్డ్ రీడ్ అనే ఉగ్రవాది విమానం పేల్చేందుకు ప్రయత్నించిన 'షూ బాంబ్' ఘటనను ఈ విధానం గుర్తుచేస్తోంది.ఈ ఆత్మాహుతి దాడికి పాల్పడింది ఫరీదాబాద్‌లోని అల్–ఫలా యూనివర్సిటీలో మెడిసిన్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేసిన జైష్–ఇ–మొహమ్మద్ ఉగ్రవాది ఉమర్ ఉన్ నబీ అని గుర్తించారు. అక్టోబర్ 30న అతడి సహచరుడు డాక్టర్ ముజమ్మిల్ అహ్మద్‌ను జమ్మూకశ్మీర్ పోలీసులు అరెస్ట్ చేయడంతో ఉమర్ పరారయ్యాడు. ఈ ఉగ్రవాద మాడ్యూల్‌లో ఉన్నత విద్యావంతులైన డాక్టర్లు 'వైట్ కాలర్' నెట్‌వర్క్‌గా పనిచేస్తున్నట్లు దర్యాప్తులో తేలింది.ఘటనా స్థలంలో 9ఎంఎం తూటాలు కూడా లభించడం పలు అనుమానాలకు తావిస్తోంది. మెవాట్ ప్రాంతంలోని హవాలా నెట్‌వర్క్ ద్వారా నిధులు సమకూరినట్లు ఆధారాలు లభించాయి. ఈ కేసులో ఇప్పటికే ఒక సహాయకుడిని ఎన్ఐఏ అరెస్ట్ చేసింది. నూహ్, ఫరీదాబాద్ ప్రాంతాల్లో దాడులు నిర్వహిస్తూ దర్యాప్తును ముమ్మరం చేసింది.



## భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా అయ్యప్పస్వామి మహాపడి పూజలు



**నాగారం నవంబర్ 17,(తెలంగాణ సేన):** : నాగారం మున్సిపల్ సుర్వి బాబాయ్య ఫంక్షన్ హాల్ లో శ్రీ మాదిరెడ్డి భూపాల్ రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీ మాదిరెడ్డి మహిపాల్ రెడ్డి గురుస్వామి 18వ మహా పడిపూజకు హాజరైన మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్,ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, జిల్లా పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,మాజీ చైర్మన్ చంద్రారెడ్డి,మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ పూజకు 1500 అయ్యప్ప స్వాములు, 1500 భక్తులు పాల్గొని అయ్యప్ప స్వామి మహా పడిపూజని జయప్రదం చేసినందుకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. మాదిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ కౌన్సిలర్ తెలియజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, బారాస అధ్యక్షులు తెళ్ళ శ్రీధర్, స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మారేడ్పల్లి కొత్తగా వచ్చిన తాసిల్దార్ కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**సికింద్రాబాద్, తెలంగాణ సేన న్యూస్:** మారేడ్పల్లి తాసిల్దార్ కార్యాలయం కు నూతనంగా విచ్చేసి బాధ్యతలు స్వీకరించిన తాసిల్దార్ మమ్మద్ అసదుల్లా ఖాన్ గారిని అడ్డగుట్ట డివిజన్ సంబంధించిన కాంగ్రెస్ పార్టీ అందుబాటులో ఉన్న నాయకులతో కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది అదేవిధంగా ఎఫ్ ఎఫ్ సి గా ఇప్పటివరకు సేవలందించిన డిప్యూటీ తాసిల్దార్ రాజు నాయక్ కి ధన్యవాదాలు తెలుపడం జరిగింది శుభాకాంక్షలు తెలిపిన వారు అసంఘటిత కార్మికుల మరియు ఉద్యోగుల కాంగ్రెస్ సికింద్రాబాద్ డిసిసి జిల్లా చైర్మన్ గంట రాజు సాగర్ సీనియర్ నాయకులు జాఫర్, కొమరమ్మ , యూసుఫ్, అంజయ్య యాదవ్, చంద్రకళ, గోక రమేష్, నిస్సార్, రవి, అశ్విన్, తదితరులు ఉన్నారు,

## గూడూరు కేజీబీవీ లో అక్రమ బియ్యం విక్రయంచేసిన వారిపై వెంటనే విచారణ చేసి ఎస్.ఓ.పై చర్యలు తీసుకోవాలి

### టిఎల్ఎస్ప్ నాయకులు మోలకల నరేష్



**మహుబుబాబాద్ జిల్లా తెలంగాణ సేన నవంబర్ 17 :** మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో గూడూరు కస్తూర్బా గాంధీ బాలికాల విద్యాలయంలో జరుగుతున్న అక్రమ బియ్యం అమ్మకాలపై సమగ్ర విచారణ జరిపి, సంబంధిత కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలంటూ తెలంగాణ లా స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోలకల నరేష్ వినతిపత్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ "విద్యార్థుల కోసం ప్రభుత్వం పంపిన బియ్యాన్ని అక్రమంగా విక్రయించడం అత్యంత తీవ్రమైన నేరం. పేద, నిరుపేద బాలికలు చదువుకుంటున్న వసతి విద్యాలయంలో ఇలా దొంగతనంగా ధాన్యం అమ్ముకోవడం దౌర్జన్యం. బియ్యం అమ్ముకొని ఎన్నో రోజులు గడిచినా ఇప్పటికీ సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు. వెంటనే ఆ స్పెషల్ ఆఫీసర్‌ను విధుల నుండి తొలగించి, అవినీతికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని. కేజీబీవీ విద్యార్థులకు న్యాయం చేయాలనీ,వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నేతలు పోలేపాక వెంకన్న పెద్దపులి వెంకన్న కోటి తదితరులు పాల్గొన్నారు.

## డిఫెన్సివ్ డ్రైవింగ్ పై అవగాహన

### రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరూ డిఫెన్సివ్ డ్రైవింగ్ పాటించాలి




**తెలంగాణ సేన నవంబర్ 17 ( బాసర (ప్రతినిధి ) :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల్లో రహదారి భద్రతపై చైతన్యం పెంచేందుకు నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల సూచనల మేరకు సోమవారం డిఫెన్సివ్ డ్రైవింగ్ పై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా రోడ్లపై ప్రయాణిస్తున్న వాహన దారులకు, ప్రజలకు బాసర పోలీసులు తెలియజేస్తూ డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలు పాటిస్తూ, ఇతర వాహనదారుల నిర్లక్ష్యం వల్ల సంభవించే ప్రమాదాల నుండి మనలను మనం ఎలా కాపాడుకోవాలనే జాగ్రత్తల గురించి చాలా స్పష్టంగా తెలియ జేశారు. తప్పు దారిలో వచ్చే డ్రైవింగ్ వాహనాలను ముందుగానే. గుర్తించాలని, మొబైల్ ఉపయోగించే డ్రైవర్లకు దూరంగా ఉండాలని, ఎవరైనా రోడ్డు పక్కన పార్క్ చేసిన వాహనాల డోర్లు అకస్మాత్తుగా తెరిచినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. అంతే కాకుండా సిగ్నల్ జంప్ చేసే వాహనాలను గమనించి తగు జాగ్రత్తలు పాటించాలని, ఎవరైనా వాహన దారులు ఆకస్మిక బ్రేకులు వేసినప్పుడు వారికి దూరంగా ఉండేందుకు అవసరమైన దూరం పాటించాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో బాసర ఎస్సై బి శ్రీనివాస్ పోలీస్ ఎస్. హెచ్. ఓ లు, పోలీస్ సిబ్బంది గ్రామస్తులు . యువకులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వంపై కెఎల్ఎస్ఆర్ ఇన్‌ఫ్రాటెక్ ఒప్పందాలు ఇస్తున్నది

### -బీఆర్ఎస్ నేత మన్నె కృష్ణాంక్ విమర్శించారు.



**తెలంగాణ సేన న్యూస్ :** తెలంగాణ భవన్లో ఆయన మాట్లాడుతూ. దివాళా కేసుతో పాటు పలు వివాదాల్లో చిక్కుకున్న KLSR INFRATECH సంస్థకు తెలంగాణ ప్రభుత్వం వరుసగా ప్రభుత్వ కాంట్రాక్టులు ఇవ్వడంపై బీఆర్ఎస్ నాయకుడు మన్నె కృష్ణాంక్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సంస్థపై తమిళనాడు రాష్ట్రంలో ఒక జడ్జిని బెదిరించినట్టు ఆరోపణలు రావడంతో, ఆ విషయాన్ని సుప్రీంకోర్టే సుమోటోగా తీసుకున్న సందర్భాన్ని గుర్తుచేసిన ఆయన%౯% ఇలాంటి అనేక కేసులు ఎదుర్కొంటున్న సంస్థకు ఒప్పందాలు ఇవ్వడం ప్రభుత్వ నిజాయితీపై ప్రశ్నలు లేవనెత్తుతుందని అన్నారు. నెల్లూరు జిల్లాకు చెందిన ఈ సంస్థపై ఇన్ని ఆరోపణలు ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ఆసక్తి ఎందుకు చూపుతున్నారో ప్రజలకు తెలియజేయాలని కృష్ణాంక్ డిమాండ్ చేశారు. గతంలో ఇదే కంపెనీని రేవంత్ రెడ్డి బినామీ కంపెనీగా ఈడీ పేర్కొన్నప్పటికీ, ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు లేకపోవడం అనుమానాలకు తావిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు.

## పాత్రికేయులకు ఘన సన్మానం



**ముధోల్:17నవంబర్(తెలంగాణ సేన న్యూస్) :** జాతీయ పత్రిక దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రమైన ముధోల్ లో భైంసా పట్టణంలోని వేదం పాఠశాల ఆధ్వర్యంలో విలేకరులకు ఘనంగా సన్మానించి మెమొంటోలను అందజేశారు. ఈ సందర్భంగా వేదం పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా జర్నలిస్టులు అందించే సేవలు గొప్పవి అని కొనియాడారు. ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ ప్రతి విషయాన్ని తెలియజేయడం పత్రిక స్వచ్ఛత అని అన్నారు. అనంతరం జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా విలేకరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతాజీ, చంద్రమణి,దుర్గ ప్రసాద్,విజయ్, గంగారెడ్డి, హైదర్, వేదం పాఠశాల సిబ్బంది మహేష్, తోపాటు తదితరులున్నారు.

# టౌన్ ప్లానింగ్ గా మజాకా....

### కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ ద్వారకాపురి కాలనీ లో జోరుగా అక్రమ నిర్మాణాలు..

### కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులను అవినీతిపరులని అనడానికి ఇదే నిలువెత్తు సాక్ష్యం.?



**కాప్రా నవంబర్ 17,(తెలంగాణ సేన):** : కాప్రా సర్కిల్ పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. కాప్రా సర్కిల్ అధికారులు మారుతున్నారు కానీ, టౌన్ ప్లానింగ్ అధికారులే ఎంత చెప్పినా పట్టించుకోవడం లేదనడం వాస్తవం..?ఎందుకంటే కరెన్సీ వాసనకి అలవాటు పడ్డారో ఏమో తెలియదు కానీ అక్రమ నిర్మాణాలను యదేచ్ఛగా ప్రోత్సహిస్తూ వస్తున్నారు... ఒకవైపు కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ నిర్మాణాలను అడ్డుకునేందుకు అనేక చట్టాలను తీసుకొస్తున్న అవి మాకు ఏమీ వర్తించవు అన్నట్టుగానే ప్రస్తుత కాప్రా సర్కిల్ లోని కొంతమంది ప్రజా నాయకుల అండ చూసుకొని అందిన కాడికి దండుకోవడమే పనిగా పెట్టుకుని వ్యవహరిస్తున్న తీరును చూస్తే ఔరా అనిపిస్తోంది... ఇక వివరాల్లో కెళ్తే కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ ద్వారకాపూరి కాలనీ మెయిన్ రోడ్డు లో అనుమతులను దిక్కరించి యదేచ్ఛగా నేను నిర్మిస్తాను ఎవరు అడ్డుకుంటారో అడ్డుకోండి.. అనే రీతిలో అక్రమ నిర్మాణం జరుగుతుంది.. ఆయన చేసే అక్రమ నిర్మాణాలను చూస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమాలకు వంద పాడుతున్నట్లుగా ఉందంటూ స్థానికులు ప్రజా సంఘాల నాయకులు ప్రజలు దుమ్మెత్తిపోస్తున్నారు. దీనిపై సంబంధిత సర్కిల్ అధికారులు అసలు విషయం ఏంటో తెలుసుకొని తక్షణమే దీనిపై స్పందించి సంబంధిత అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ద్వారకపురి కాలనీ అక్రమ నిర్మాణం టౌన్ ప్లానింగ్ అధికారికి మాత్రం కనిపించడం లేదు... అంటే మహా విడ్డూరంగా ఉంది కదా... అసలు డిప్యూటీ కమిషనర్ దృష్టికి ఈ విషయం వెళ్లిందో లేదో తెలియదు కానీ ఇకనైనా దీని పరిగణలోకి తీసుకొని అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని స్థానికులు బాహాటంగానే దుమ్మెత్తి పోస్తున్నారు.

# బాసరలో ఘనంగా గాజుల పండగ వేడుక..

### ఒకరినొకరు మెహిందీ, గాజులను వేసుకున్న మహిళలు..





**తెలంగాణ సేన నవంబర్ 16 ( బాసర (ప్రతినిధి) :** నిర్మల్ జిల్లా :-బాసర ప్రసిద్ధ పుణ్యక్షేత్రంలోని మహిళల ఆధ్వర్యంలో మహిళా దోస్తుల గాజుల పండగను ఘనంగా జరుపుకున్నారు. గాజులు వేసుకుంటే బాగుంటారన్న సాంప్రదాయంతో ఏకీభవించి మహిళాలు గ్రాండ్ గా ఈ గాజుల పండుగను శ్రీ శృంగేరి లలితాంబ దేవి ఆశ్రమంలో సోమవారం కార్తీక మాసం చివరి రోజు కావడంతో గ్రామానికి చెందిన మహిళలు గాజుల పండగను కన్నుల పండుగగా నిర్వహించుకున్నారు. మహిళలందరు ముందుగా గోరింటాకును ఒకరినొకరు పెట్టుకొన్నారు. అందరు పసుపు, కుంకుమ,పూలు ధరించి సాంప్రదయ బద్ధంగా ఒకరినొకరు వారి స్నేహాన్ని గుర్తుచేసుకుంటూ గాజులు వేసుకున్నారు. భారతీయ సంప్రదాయంలో మహిళలు గాజులు ధరించడం ఐదో తనానికి ప్రతీకగా భావిస్తారని మాజీ సర్పంచ్ శైలజ,ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు బడకల.మమత అన్నారు. గాజుల పండుగ అంటే తమ స్నేహితులు ఒకచోట చేరి గాజులు వేసి తమలోని ప్రేమను వ్యక్తపరచడం అలాంటి కార్యక్రమం ఈ మధ్యకాలంలో ఎక్కువ చూస్తున్నమని ఒకరిద్దరు లేదా పది మంది స్నేహితులు కలిసి ఈ కార్యక్రమాన్ని చేసుకుంటున్నారని తెలిపారు. గ్రామంలో మాత్రం మహిళలు అంతా కలిసి ఒకే చోట చేరి గాజుల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు ఒక్కదగ్గర చేరి ఉత్సాహంగా గాజులు పండుగా జరుపు కోవడం ఆనందంగా ఉందన్నారు. ముందుగా మెహందీ కార్యక్రమం అనంతరం పసుపు, కుంకుమ కార్యక్రమం ఆ తర్వాత గాజుల పండుగ నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం దాండియా ఆటలాడుతూ ఆట పాటలతో ఆహ్లాదంగా గడిపారు. అనంతరం వంటలు చేసుకొని భోజనాలు చేశారు. తదనంతరం కాలక్షేపనికి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని. అంత్యక్షరీ,భక్తి పాటలు పాడుతూ ఆనందోత్సహాల మధ్య గాజుల పండగను నిర్వహించుకున్నారు.

## జాగృతి జనంబాట - ఖమ్మం : సత్తుపల్లి జీవీఆర్ ఓపెన్‌కాస్ట్ సందర్శించిన కవిత..

**తెలంగాణ సేన న్యూస్ :** జాగృతి జనంబాట కార్యక్రమంలో భాగంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గారు సోమవారం సత్తుపల్లిలోని జీవీఆర్ ఓపెన్‌కాస్ట్ మైన్‌ను సందర్శించారు. అక్కడి కార్మికులతో సమావేశమై వారి సమస్యలు, డిమాండ్లు, భద్రతా పరిస్థితులు, ఆరోగ్య సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు.

**కవిత వ్యాఖ్యలు..**

"సత్తుపల్లి ఓపెన్‌కాస్ట్‌లో పర్మినెంట్ ఉద్యోగుల కంటే కాంట్రాక్ట్ కార్మికులే ఎక్కువ. కానీ ఇద్దరూ సమానంగా కష్టపడుతున్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు పర్మినెంట్ అవకాశాలు రావాలి."“సంస్థ లాభాలపైనే దృష్టి పెడుతోంది. కార్మికుల భద్రత, జీవన ప్రమాణాలు, ఇన్సూరెన్స్, ఆరోగ్య సదుపాయాలపై పూర్తిగా నిర్లక్ష్యం."“సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల కోసం %ఎమీా -% జాగృతి కలిసి ఐక్య ఉద్యమాలు చేపడతాం."రాష్ట్ర ఏర్పాటుకు తర్వాత వచ్చిన డిపెండెంట్ ఉద్యోగాలు, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రెండు సంవత్సరాల్లోనే పూర్తిగా నిలిచిపోయాయి. వెంటనే తిరిగి ప్రారంభించాలి."

**"డిపెండెంట్ ఉద్యోగాల కోసం మెడికల్ బోర్డు ఏర్పాటు తక్షణ అవసరం."**



**19వ తేదీ సింగరేణి భవన్‌ను ముట్టడిస్తాం- కవిత**

"ఈ డిమాండ్లతో 19వ తారీఖున హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌ను ముట్టడిస్తాం. పెద్ద ఎత్తున కార్మికుల హక్కుల కోసం పోరాటం చేస్తాం."

కార్మికులకు ఇన్‌కమ్ ట్యాక్స్ రద్దు చేయాలి."కార్మికులకు ఇన్‌కమ్ ట్యాక్స్ భారీ భారం. నేను ఎంపీగా ఉన్నప్పుడు కేంద్రంలో ఈ అంశాన్ని లేవనెత్తా. కానీ కేంద్రం, ఇప్పుడీ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది."ఐఎన్టీయూసీ వంటి సంస్థలు ఢిల్లీలో తమ ప్రభావాన్ని ఉపయోగించి కార్మికుల కోసం ఒత్తిడి చేయాలి."

**సింగరేణి ప్రాంతాల్లో వైద్య సదుపాయాలు అధ్వాన్నం...**

"ఏరియా హాస్పిటల్స్ పరిస్థితి దారుణంగా ఉంది. వెంటనే అన్ని సౌకర్యాలు కల్పించాలి."ఆర్టీసీ కార్మికులకు ఉన్నట్లే సింగరేణి కార్మికుల కోసం హైదరాబాద్‌లో ప్రత్యేక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి."జాగృతి సంప్రదాయం: 'బాయి బాట' కార్యక్రమం.."సింగరేణి ప్రాంతాల్లో జాగృతి జనంబాటలో భాగంగా బాయి బాట కార్యక్రమం నిర్వహిస్తున్నాం. కార్మికుల్లో ధైర్యం నింపుతూ ముందుకు సాగుతున్నాం."

# కారణజన్ముడి కడుపులో రాక్షసి పుట్టింది

# కవితపై బీఆర్ఎస్ నేతల తీవ్ర విమర్శలు

**తెలంగాణ సేన న్యూస్** సంగారెడ్డి జిల్లా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వెల్లగక్కారు. ముఖ్యంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో కలకలం రేపాయి."కారణజన్ముడి కడుపున కవిత లాంటి రాక్షసి పుట్టడం దురదృష్టకరం"అంటూ చింతా ప్రభాకర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డితో చేతులు కలిపి%౯%తన వ్యాపార ప్రయోజనాల కోసం కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుపై కవిత చేస్తున్న విమర్శలు అసత్య ప్రచారమని ఆయన ఆరోపించారు.

**సంగారెడ్డిలో బీఆర్ఎస్ నేతల మీడియా సమావేశంలో..**

సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చింతా ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, మాజీ ఎమ్మెల్యే క్రాంతి కలిసి మీడియాతో మాట్లాడారు. లిక్కర్ కేసులో కవిత జైలుకు వెళ్లినప్పుడు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఆమెకు అండగా నిలిచారని గుర్తుచేశారు. ఇప్పుడు 'జనం బాట' పేరుతో యాత్ర చేస్తూ ప్రజా సమస్యలను పక్కనబెట్టి హరీశ్‌రావుపై వ్యాఖ్యలే చేస్తోందని విచారం వ్యక్తం చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 10లో 7 సీట్లు గెలిపించిన హరీశ్‌రావుపై అపార్థ వ్యాఖ్యలు చేయడం దుర్మార్గం అని చింతా ప్రభాకర్ మండిపడ్డారు. దీనికి కవిత బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ "నిజామాబాద్‌లో చెల్లని రూపాయి ఇక్కడ చెల్లుతుందా?" అని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే క్రాంతి వ్యాఖ్యానిస్తూ:"కవితకు గుర్తింపు రావడానికి కారణం ఆమె కేసీఆర్ కుమార్తె కావడమే" అని తెలిపారు. కాంగ్రెస్ ట్రాప్‌లో కవిత పడ్డారు - వివేకానంద. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ విప్ కేపీ వివేకానంద కూడా కవితపై విమర్శలు గుప్పించారు. కవిత కాంగ్రెస్ వేసిన ట్రాప్‌లో పడిపోయారని,ఆమె వ్యాఖ్యలు కేవలం కాంగ్రెస్‌కు ప్రయోజనం చేకూర్చేలా ఉన్నాయని మండిపడ్డారు."పదేళ్లు పదవుల్లో ఉన్నప్పుడు గుర్తుకురాని సమస్యలు.. ఇప్పుడు ఎలా గుర్తొస్తున్నాయి?" అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తర్వాతే కవిత మాట తీరు పూర్తిగా మారిపోయిందని ఆరోపించారు. కేటీఆర్, హరీశ్‌రావులపై కవిత చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు వివేకానంద తెలిపారు.

## ఉరేసుకుని మహిళ ఆత్మహత్య



**ముధోల్, నవంబర్ 17 :తెలంగాణ సేన న్యూస్** : ముధోల్ మండలం కారేగాం గ్రామంలో విషాద సంఘటన చోటుచేసుకుంది. గృహిణి ఆత్మహత్య చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం ం మృతురాలు జమీదార్ శైలజ (40), భర్త మృతిచెందిన తరువాత కుటుంబ బాధ్యతలు మోస్తూ నిజామాబాద్‌లో అద్దె ఇంటిలో తన కుమారుడు అఖిలేష్ (24)తో నివసిస్తుంది. శైలజ హోప్ హాస్పిటల్‌లో అటెండర్‌గా పని చేస్తోంది. ఈ నెల 16న కారేగాం గ్రామానికి పని నిమిత్తం వచ్చిన శైలజ, తిరిగి వెళ్ళలేదు. సోమవారం ఉదయం 11 గంటలకు కుమారుడు అఖిలేష్ ఫోన్ చేసినా ఫోన్ లిఫ్ట్ కాలేదు. 11.30కు చేసిన ఫోన్‌కు కూడా స్పందన లేకపోవడంతో, ఇంటి ముందున్న చిన్నక్కకు కాల్ చేసి పరిస్థితిని తెలుసుకున్నాడు. ఆమె కిటికీ నుంచి చూసి సమాచారం అందించింది. తక్షణమే వచ్చిన అఖిలేష్, తల్లి ఉరివేసుకొని ప్రాణాలు కోల్పోయినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. భర్త మరణంతో మానసిక ఆవేదనకు గురై జీవితం మీద విరక్తి చెందిన శైలజ ఉరేసుకుని మృతి చెందింది. మృతురాలి కుమారుడు అఖిలేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ముధోల్ పోలీస్‌స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ బి. పెర్సిస్ తెలిపారు.

## క్రికెట్‌లో అద్భుత ప్రతిభ.. ఆష్ట గ్రామ యువకుడు ఆదిలాబాద్ జట్టులో స్థానం



**ముధోల్, నవంబర్ 17:తెలంగాణ సేన న్యూస్. :** నిర్మల్ జిల్లా :ముధోల్ మండలంలోని ఆష్ట గ్రామానికి చెందిన గైని నందు క్రీడా రంగంలో మరో గొప్ప విజయాన్ని సాధించాడు. టీజీడబ్ల్యూఆర్‌జేసీ ఇచ్చోడలో ఎంపీసీ చదువుతున్న నందు, ఇటీవల నిర్వహించిన జోనల్ స్థాయి అండర్-19 క్రికెట్ పోటీలలో తన ప్రతిభను ప్రదర్శించి ఆదిలాబాద్ క్రికెట్ జట్టులో స్థానం సంపాదించాడు. ఈ విషయం గురించి ఆదిలాబాద్ క్రికెట్ అకాడమీ సెక్రటరీ వెల్లడించారు. నందు విజయంపై కోచ్ విష్ణుకాంత్ ఆచార్యతో పాటు కళాశాల యాజమాన్యం, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
మంగళవారం 18 - 11 - 2025

# ఓటు చోరీపై యూత్ కాంగ్రెస్ రగడ గాంధీ భవన్ వద్ద నిరసన, నాయకుల అరెస్ట్

## నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వేములవాడ నియోజకవర్గ నేత న్యాత నవీన్






**నవంబర్ 17 (తెలంగాణ సేన) :** "దొంగ ఓట్లతో గెలుపు సరైంది కాదు": నరేంద్ర మోడీ, ఈసీ పొత్తుపై యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ తీవ్ర విమర్శలు ఓటు చోరీకి వ్యతిరేకంగా యూత్ కాంగ్రెస్ ఆందోళన నాయకుల అరెస్ట్ ఎన్నికల ప్రక్రియలో జరుగుతున్నట్లు ఆరోపణలు ఎదురవుతున్న"ఓటు చోరీ",ఓటరు జాబితాలలో అవకతవకలు, ప్రజాస్వామ్య నిష్పక్షపాతంపై సందేహాలను ప్రస్తావిస్తూ తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఈ రోజు హైదరాబాద్‌లోని గాంధీ భవన్ వద్ద భారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది.రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ కూడా చురుగ్గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి నేషనల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఉదయ్ భాను చిబ్, తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇన్చార్జులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ?ఈ సందర్భంగా న్యాత నవీన్ మాట్లాడుతూ, ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా, బీజేపీ పార్టీ నరేంద్ర మోడీ ఎలక్షన్ కమిషన్‌తో పొత్తు పెట్టుకుని ప్రతి రాష్ట్రంలో దొంగ ఓట్లను సృష్టించి గెలవడం సరైన పద్ధతి కాదని తీవ్రంగా విమర్శించారు. ఎలక్షన్ కమిషన్ బీజేపీ పార్టీతో పొత్తు పెట్టుకుని ఇలాంటి అప్రజాస్వామిక కార్యక్రమాలకు పాల్పడితే రానున్న రోజులలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రంలో ఉన్నటువంటి దొంగ ఓట్లను గుర్తించి బహిర్గతం చేస్తామని హెచ్చరించారు. యూత్ కాంగ్రెస్ చేపట్టిన ఈ నిరసనను పోలీసులు అడ్డుకున్నారు. ఆందోళనకారులను అరెస్టు చేసి, స్థానిక నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు యూత్ కాంగ్రెస్ నాయకులను తరలించడం జరిగింది.

# కవిత ఎవరు వదిలిన బాణమో అందరికీ అర్థమైంది: ఎమ్మెల్యే చింతా ప్రభాకర్..

:- నిజామాబాద్ లో చల్లని రూపాయి మెదక్ జిల్లాలో ఎలా చెల్లుతుంది.



**తెలంగాణ సేన న్యూస్ :** సంగారెడ్డి జిల్లా లో బీఆర్ఎస్ నాయకురాలు కల్వకుంట్ల కవిత ఇటీవలి వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. కవిత చేసిన వ్యాఖ్యలు పార్టీకి వెన్నుపోటు వంటివని, ఆమె ప్రవర్తనే ఇప్పుడు ఆమెను ఈ పరిస్థితికి తీసుకువచ్చిందని ఆయన వ్యాఖ్యానించారు.ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ "కవిత జైలుకు వెళ్లడం కూడా ఆమె చేసుకున్న కర్మే. ఎంపీగా ప్రజలు ఓటమి పడేయడం కూడా ఆమె ప్రవర్తన ఫలితమే. ఇప్పుడు పార్టీపై విమర్శలు చేస్తూ వెన్నుపోటు దారురాలిగా మిగిలిపోవడం కూడా ఆమె కర్మే" అని అన్నారు. అలాగే హెచ్చరిస్తూ "కవిత ఇప్పటికైనా ఇలాంటి వ్యాఖ్యలు ఆపాలి. లేకపోతే, మా బీఆర్ఎస్ కార్యకర్తలు కూడా ఆమె గురించి మాట్లాడక తప్పదు. పార్టీని నిలబెట్టిన నాయకుల్ని కవిత ఇలా విమర్శించడం ఎవ్వరూ ఒప్పుకోరు" అని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ లోపల జరుగుతున్న అభిప్రాయ భేధాల నేపథ్యంలో చింతా ప్రభాకర్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయంగా చర్చనీయాంశమయ్యాయి.

# బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో సమావేశం...

## బిజెపి రాష్ట్ర నాయకుడు ప్రతాప రామకృష్ణ

## బిజెపి పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్



**వేములవాడ, నవంబర్ 17 (తెలంగాణ సేన) :** రేపటి బండి సంజయ్ యూనిట్ మార్చ్ ఈ నెల 19 రోజున హుజురాబాద్ బూత్ సమ్మేళనం విజయవంతం చేద్దాం. పట్టణ బిజెపి అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ ఈ సందర్భంగా పద్మశాలి సంఘ భవనంలో ఏర్పాటుచేసిన బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ సెంట్రల్ గవర్నమెంట్ ఆదేశాలతో ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 15వ జయంతి కార్యక్రమాలలో భాగంగా పార్లమెంట్ పరిధిలోని ఎనిమిది కిలోమీటర్ల పాదయాత్రను లో భాగంగా బండి సంజయ్ సిరిసిల్లకు విచ్చేస్తున్న సందర్భంగా రేపు సిరిసిల్లకు పెద్ద ఎత్తున తరలి వెళ్దామని పిలుపునిచ్చారు అలాగే ఈనెల 19న రాష్ట్ర పార్టీ ఆదేశాలతో హుజురాబాద్ లో జరిగే బూత్ అధ్యక్షుల సమ్మేళనానికి రాష్ట్ర అధ్యకులు పాల్గొంటున్న సందర్భంగా అందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నా ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ ముందు ఉన్న రెండు కార్యక్రమాలలో పెద్ద ఎత్తున బిజెపి కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమానికి ఇన్చార్జిలుగా వెంకటేశ్వరరావు లింగంపల్లి శంకర్ మార్త సత్తన్న మాట్లాడుతూ వేములవాడ నుంచి పెద్ద ఎత్తున బూత్ అధ్యక్షుల సమ్మేళనంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి కమిటీ నాయకులు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అర్జీలు సకాలంలో పరిష్కరించాలి...

## ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

## మొత్తం 149 దరఖాస్తుల రాక



**రాజన్న సిరిసిల్ల, నవంబర్ 17 (తెలంగాణ సేన) :** ప్రజావాణికి వచ్చే అర్జీలు సకాలంలో పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సము దాయంలోని ఆడిటోరియంలో ప్రజల నుంచి ఇంచార్జి కలెక్టర్ సోమవారం దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 149 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ 43, హౌసింగ్ శాఖకు 35, డీఆర్డీఏకు 12, ఎస్డీసీకి 11, విద్య శాఖ, సంక్షేమ అధికారికి 7చొప్పున, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, జిల్లా వైద్యాధికారి, ఉపాధి కల్పన కార్యాలయం, జిల్లా పంచాయతీ అధికారి, నీటి పారుదల శాఖకు నాలుగు చొప్పున, జిల్లా వ్యవసాయ అధికారి కి 3, లీడ్ బ్యాంక్ మేనేజర్, సెస్ కార్యాలయానికి రెండు చొప్పున, డీసీఎస్ఓ, మైనింగ్ శాఖ, మైనార్టీ సంక్షేమ అధికారి, ఈఈ పీఆర్, ఆర్ టీ సీ సిరిసిల్ల, ఎంపీడీఓ కోనరావుపేట, ఎస్పీ కార్యాలయానికి ఒకటి చొప్పున వచ్చాయి. అన్ని దరఖాస్తులు ఆన్లైన్లో పూర్తిగా పరిష్కరించాలని పెండింగ్ పెట్టవద్దని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు బాధ్యులు తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలని స్పష్టం చేశారు. నూతన వైద్యశాలలు, అంగన్వాడిలు, పాఠశాలల భవనాలకు మిషన్ భగీరథ నీటి, విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని, ఆధార్ కార్డ్ తీసుకునేందుకు ఇబ్బంది పడుతున్న విద్యాలయాల విద్యార్థులకు త్వరితగతిన బర్త్ సర్టిఫికెట్ జారీ చేయాలని రెవెన్యూ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్న ఆది శ్రీనివాస్...



**వేములవాడ, నవంబర్ 17 (తెలంగాణ సేన) :** వేములవాడ మున్సిపల్ పరిధిలోని 8 వార్డులో సీసీ రోడ్లు డ్రైనేజీ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని సోమవారం కాంగ్రెస్ నేతలు పని జరుగుతున్న పనులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగారం వెంకటస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ మాట్లాడుతూ సుమారు రూపాయలు 13 లక్షల నిధులతో సిసి రోడ్డు, డ్రైనేజీ పనులు చేస్తున్నట్లు తెలిపారు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో పనులు చేయడం జరుగుతుందని వారన్నారు. వేములవాడ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పనులకు తీసుకెళ్లడం జరుగుతుందని వారన్నారు.వేములవాడను వెన్నెల వాడగా తీర్చిదిద్దడం జరుగుతుందని వేములవాడలో అన్ని వార్డులలో సిసి రోడ్లు డ్రైనేజీ పనులు నిధులు పెద్దలు ఆది శీనన్న గారు వెచ్చించడం జరిగిందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కూరగాయల కొమరయ్య నాయకులు తోట రాజు, వనపర్తి శంకర్, ఫిరోజ్, రాజు తదితరులు ఉన్నారు.

# పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి

## నిరంతరం పర్యవేక్షిస్తున్న కార్యనిర్వహణ అధికారి




**ముధోల్ : నవంబర్ 17:తెలంగాణ సేన న్యూస్: ముధోల్:** పారిశుధ్యానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్నట్లు గ్రామ పంచాయతీ కార్యనిర్వహణాధికారి అన్వర్ అలీ అన్నారు.ఆయన నిరంతరం పర్యవేక్షిస్తూ పనులు ఎప్పటికప్పుడు చేయిస్తున్నారు.అవసరమైన చోట బోర్లను మరమ్మత్తు చేసి నీటి సరఫరా సాగేలా చర్యలు తీసుకుంటున్నారు. అదేవిధంగా నీరు లీకేజ్ కాకుండా పైప్ లను సరిచేసి జాగ్రత్తలు పాటిస్తున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఫిర్యాదులు అందిన వెంటనే సమస్యలను పరిష్కరిస్తున్నారు. సిబ్బంది సమన్వయంతో గ్రామ పంచాయతీ తరపున అన్ని రకాల పనులు నిర్వహిస్తున్నారు.అంతే కాకుండా పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టిసారిస్తూ మురికి కాలువలను శుభ్రం చేయడం,చెత్తని సేకరించడం రోజు వారీగా జరుగుతున్నాయి.తమ సిబ్బంది సహకారంతోనే సమయంలోపల సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు.ప్రజలు సైతం తమకు సహకరిస్తున్నారని వెల్లడించారు.

# బీసీ రిజర్వేషన్లపై జమ్మికుంట సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

## బీసీల హక్కులు బీసీలకే దక్కాలి..

## జమ్మికుంట సదస్సును విజయవంతం చేయండి



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి నవంబర్ 17 :** బీసీల రిజర్వేషన్ల కోసం ఈనెల 19న మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో జమ్మికుంట దినేష్ కన్వెన్షన్ లో నిర్వహించే బీసీ రిజర్వేషన్ల సదస్సుని విజయవంతం చేయాలని కోరుతూ మానవ హక్కుల వేదిక, వివిధ రాజకీయ పార్టీలు, దళిత, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో హుజురాబాద్ అంబేద్కర్ కూడలిలో సదస్సుకు సంబంధించిన వాల్ పోస్టర్, కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తరతరాలుగా విద్యా, గౌరవం, సంపద, అధికారం సమీపాలకు రాకుండా బీసీ కులాలు అణచివేయబడ్డాయని, ఎన్నో ఏళ్లుగా వ్యవస్థీకృత పీడన పర్యవసానాలను అనుభవిస్తున్నాయని అన్నారు. రాజకీయ రంగం తో పాటు ఏ కీలక రంగంలోనూ బీసీలకు ఉండాల్సినంత వాటా లేదని ఇప్పుడు బీసీలు చైతన్యవంతమై గౌరవప్రదమైన జీవితం, స్థానాలను ఆకాంక్షిస్తున్నారని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తామని ఇచ్చిన వాగ్దానం ప్రకారం కొంత ప్రయత్నం చేస్తున్నప్పటికీ, మిగతా రాజకీయ పార్టీలు వారి చిత్తశుద్ధి కనపర్చడం లేదని ఈ నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలో ఉన్న బీసీ నాయకత్వం పార్టీలకతీతంగా చైతన్యవంతమై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, ఉపాధి, స్థానిక సంస్థల, చట్టసభల్లో తమ జనాభా దామాషాల్లో రిజర్వేషన్ల కొరకు కోర్టులు అడ్డురాని విధంగా రాజ్యాంగ సమ్మతంగా చట్టం చేయాలని, రాష్ట్రంలోనే కాకుండా, కేంద్ర సంస్థల్లోనూ, ప్రైవేట్ రంగంలో కూడా బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని, అత్యవసరంగా ఎన్నికలు నిర్వహించాల్సి వస్తే ప్రతి రాజకీయ పార్టీ బీసీలకు వారి జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలని నాయకులు డిమాండ్ చేశారు. జమ్మికుంట సదస్సు కు అన్ని రాజకీయ పార్టీల్లో వున్న బీసీ నాయకులు, దళిత, ప్రజా సంఘాల నాయకులు, ఉద్యకారులు, బీసీయేతర ప్రజాతంత్ర మేధావులు,బుద్ధిజీవులు హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య, తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు, నాయకులు గుంటి సామ్రాజ్యం, బండి రమేష్, కొలిపాక సారయ్య, మార్త రవీందర్, పులి జగన్నాథం వేల్పుల ప్రభాకర్, సాదుల వెంకన్న భీమోజు సదన్న, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# లచ్చ తండా జీపి నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన..

## ఐటీడిఏ ,ఏఈ ఎర్రయ్య..



**డోర్నకల్ తెలంగాణ సేన ప్రతినిధి** :-మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని లచ్చ తండా గ్రామపంచాయతీ నూతన భవనాన్ని ఐటీడీఏ నిధులతో రూ.20 లక్షలతో నిర్మించనున్న నూతన జిపి భవన నిర్మాణానికి ఐటీడీఏ ఏఈ ఎర్రయ్య, వారితో పాటు లచ్చ తండా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గుగులోత్ నరేందర్ నాయక్ లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నరేందర్ నాయక్ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ నూతన భవనం కోసం ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నూకల అభినవ్ రెడ్డి లతో పాటుగా సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి హారిక, గూగుల్ లో వెంకన్న, గు గులోత్ బాలు,పాపలాల్, లక్ష్మణ్,రమేష్ సాగర్,జామ్లా, భగవాన్,శంకర్,దేవదాసు, సోమ్లా,కరోబార్ నరేష్,తండా పెద్దలు,తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# టై, బెల్ట్ ఐడి కార్డులు అందజేత



**బాసర:నవంబర్ 17:తెలంగాణ సేన న్యూస్ :** నిర్మల్ జిల్లా: బాసర మండల కేంద్రంలో కౌట ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని అందుకు నిదర్శనమే బాసర మండలంలోని ఎంపీపీ ఎస్ అవుట పాఠశాల విద్యార్థులు విద్యాబుద్ధులు నేర్చుకుంటూ మంచి నడవడిక అలవర్చుకోవాలని బాసర మండల విద్యాధికారి శ్రీ మైసజి గారు అన్నారు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీ నర్సయ్య గారితో కలిసి విద్యార్థులకు పై బెల్టు ఐడి కార్డులు బ్యాడ్జీలు పంపిణీ చేశారు ఒక ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి చెంది విద్యార్థుల సంఖ్య పెంచేలా గ్రామస్తుల సహకారం కూడా కావాలని సముదాయ ప్రధానోపాధ్యాయులు శ్రీ నరసయ్య గారు అభిప్రాయపడ్డారు అలాగే ప్రతి పాఠశాలలో కూడా విద్యార్థుల శ్రేయస్సుకై పాటుపడాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ భాస్కర్ రెడ్డి ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు

# కార్తీక దీపోత్సవం విజయవంతం చేయాలి

## - ఆర్యవైశ్య నాయకులు



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ శ్రీ వాసవి మాత ఆలయంలో నిర్వహిస్తున్న కార్తీక దీపోత్సవం విజయవంతం చేయాలని నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్ అన్నారు సోమవారం గజ్వేల్ శ్రీ సీతారామ ఉమామహేశ్వర ఆలయం లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్ మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా ప్రతి రోజు సహస్ర దీపారాధన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా మంగళవారం రోజున సాయంత్రం కార్తీక దీపోత్సవం నిర్వహించడం జరుగుతుందని శ్రీ తులసి దాత్రి నారాయణ కళ్యాణం వాసవి మాతకు ప్రత్యేక పూజలు అనంతరం 18,116 దీపాలు వెలిగించే కార్యక్రమం లో అందరూ పాల్గొని అమ్మవారి కృప కటాక్షాలకు పాత్రలు కావాలని,కోరుతూ ఈ కార్యక్రమానికి వస్తు రూపేణ, ధన , రూపేనా సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పురోహితులు శంకర్ పంతులు, వాసు పంతులు, కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ది బిక్షపతి,కాశీనాథ్, కైలాస ప్రశాంత్,సిరిపురం సత్యనారాయణ, గంగిశెట్టి ఉమేష్, గందే సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలు పరిష్కరిస్తాం గ్రామ అధ్యక్షులు



**తెలంగాణ సేన నవంబర్ 17 ( బాసర ప్రతినిధి ) :** నిర్మల్ జిల్లా :- బాసరలో నూతనంగా గ్రామ అభివృద్ధి కమిటీని గ్రామస్తులు ఎన్నుకోవడంతో తొలి సమావేశం ప్రశాంతంగా కొనసాగింది.గ్రామ అభివృద్ధి కొరకై ఆయా కాలనీల సమస్యలు,త్రాగునీరు, మురుగుకాలువలు, విద్య వైద్యం వంటి అనేక సమస్యలు,పురాతన ఆలయాల పునర్నిర్మాణ కట్టడాలు,పాఠశాల అభివృద్ధి వంటి అనేక అంశాలపై చర్చించి సమస్యను పరిష్కరిస్తామని అధ్యక్షుడు నూకం లింగారావు అన్నారు.వీరి వెంట సంఘం సభ్యులు పాల్గొన్నారు. అనంతరం నూతన వీడిసి కమిటీని గ్రామస్తులు ఘనంగా శాలువాతో సన్మానించి స్వీట్లు పంచిపెట్టారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం...

## గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 28 ఫిర్యాదులు స్వీకరణ

## జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే



**రాజన్న సిరిసిల్ల, నవంబర్ 17 (తెలంగాణ సేన) :** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే తెలిపారు. ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 28 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
మంగళవారం 18 - 11 - 2025

# 20కోట్ల సంపాదన, 50 లక్షల మంది డేటా

**'ఐబొమ్మ' రవి గురించి సంచలన విషయాలు వెల్లడించిన సీపీ**

**ఐబొమ్మ కేసులో వివరాలను మీడియాకు వెల్లడించిన సీపీ సజ్జనార్**

**పైరసీ ద్వారా ఇమ్మడి రవి రూ.20 కోట్లు సంపాదించాడని వెల్లడించిన సీపీ**



సినిమా పైరసీ వల్ల చలనచిత్ర పరిశ్రమకు తీవ్ర నష్టం కలిగిందని, దీనిని కట్టడి చేయడంలో భాగంగానే ఐ బొమ్మ వెబ్?సైట్ నిర్వాహకుడు రవిని అరెస్టు చేసినట్లుగా హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. పైరసీ ద్వారా ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి రూ.20 కోట్లు సంపాదించినట్లుగా సీపీ వెల్లడించారు. సినిమాలు, ఓటీటీ కంటెంట్? పైరసీ వ్యవహారం కేసులో ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు కేసుకు సంబంధించిన వివరాలను మీడియాకు సీపీ సజ్జనార్ వెల్లడించారు.

**పైరసీ ద్వారా రూ.20 కోట్లు సంపాదించాడు :** ఐ బొమ్మ కేసులో కీలక నిందితుడు ఇమ్మడి రవిపై ఐటీ యాక్ట్, కాపీ రైట్ చట్టాల కింద అతడిపై కేసులు నమోదై ఉన్నాయని వెల్లడించారు. నిందితుడు సమాజానికి రెండు రకాలుగా నష్టం కలిగించాడని సీపీ వివరించారు. సినిమాల పైరసీతో చిత్రపరిశ్రమకు కోట్ల నష్టం చేశాడని, బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం కల్పించి మరింత నష్టం చేశాడని ఆయన తెలిపారు. బెట్టింగ్ యాప్‌ల వల్ల ఎంతోమంది డబ్బు, ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిందితుడు పైరసీ ద్వారా రూ.20 కోట్లు సంపాదించాడని సీపీ తెలిపారు. సుమారు 50లక్షల మంది సబ్?స్క్రైబర్ల వివరాలు నిందితుడి వద్ద ఉన్నాయన్న సీపీ వాటిని డార్క్ సైట్లకు అమ్మేశాడని తెలిపారు."విశాఖకు చెందిన ఇమ్మడి రవి బీఎస్సీ కంప్యూటర్స్ చదివాడు. కరేబియన్ దీవుల్లోని సెయింట్ నేవీ అనే దేశం పౌరసత్వం పొందాడు. ఇమ్మడి రవి 2019 నుంచి ఐబొమ్మ వెబ్‌సైట్‌ను నడుపుతున్నాడు. అమెరికా, స్విట్జర్లాండ్, నెదర్లాండ్ నుంచి సర్వర్లు నడుపుతున్నాడు. 110 డొమైన్లను ఇమ్మడి రవి ముఠా కొనుగోలు చేసింది. సీక్రెట్ కెమెరాలు, టెక్నాలజీ వాడుతూ సినిమాలు పైరసీ చేశారు. టెలిగ్రామ్ ఛానెళ్ల ద్వారా సినిమాల డేటా బదిలీ జరిగింది. 50 లక్షల మంది సబ్‌స్క్రైబర్ల డేటా ఇమ్మడి రవి వద్ద ఉంది. ప్రజల డేటాను సైబర్ నేరాల ముఠాలకు అమ్ముకున్నారు"- సజ్జనార్, హైదరాబాద్ సీపీ

# ఖాతా తెరవకున్నా బలమైన పునాది

**పీకే పార్టీ ప్రస్థానం మొదలైనట్టేనా?**

**బీహార్ ఎన్నికల్లో ఖాతా తెరవని ప్రశాంత్ కిశోర్ జన సురాజ్ పార్టీ**

**అయినా 3.4 శాతం ఓట్ షేర్‌తో బలమైన అరంగేట్రం**

**పోటీ చేసిన సగానికి పైగా సీట్లలో మూడో స్థానంలో నిలిచిన అభ్యర్థులు**

**బీఎస్పీ, ఎంఐఎం, వామపక్షాల కంటే ఎక్కువ ఓట్లు**

**పలు నియోజకవర్గాల్లో గెలుపోటములపై తీవ్ర ప్రభావం చూపిన జన సురాజ్**



బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ (పీకే) స్థాపించిన జన సురాజ్ పార్టీ ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయింది. కానీ, తొలిసారి ఎన్నికల బరిలో దిగి ఏకంగా 3.4 శాతం ఓట్ షేర్‌ను సాధించి రాజకీయ వర్గాలను ఆశ్చర్యపరిచింది. సీట్ల పరంగా విఫలమైనా, ఓట్ల పరంగా బలమైన అరంగేట్రం చేసిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.జన సురాజ్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా 238 స్థానాల్లో పోటీ చేసింది. మొత్తం మీద 16.77 లక్షలకు పైగా ఓట్లను సాధించింది. ఆశ్చర్యకరంగా, పార్టీ పోటీ చేసిన వాటిలో 129 నియోజకవర్గాల్లో, అంటే సగానికి పైగా సీట్లలో మూడో స్థానంలో నిలిచింది. సరన్ జిల్లాలోని మర్హౌరా స్థానంలో రెండో స్థానం దక్కించుకుంది. అనేక నియోజకవర్గాల్లో ఎన్డీఏ, మహాఘట్‌బంధన్ కూటముల అభ్యర్థుల గెలుపు మార్జిన్ కంటే జన సురాజ్ అభ్యర్థులకు ఎక్కువ ఓట్లు పడటం గమనార్హం. ఉదాహరణకు, చన్‌పాటియాలో యూట్యూబర్ మనీశ్ కశ్యప్‌కు వచ్చిన 37,000 ఓట్లు బీజేపీ ఓటమికి కారణమయ్యాయి.బీహార్‌లో దశాబ్దాలుగా పాతుకుపోయిన బీఎస్పీ (1.62 శాతం), ఎంఐఎం (1.85 శాతం), వామపక్ష పార్టీలు సంయుక్తంగా సాధించిన ఓట్ల కంటే కూడా జన సురాజ్ పార్టీకి ఎక్కువ ఓట్లు రావడం దాని ప్రభావానికి అద్దం పడుతోంది. అయితే, 238 మంది అభ్యర్థులలో 236 మంది డిపాజిట్లు కోల్పోయారు.ఇంతటి ఓట్ షేర్ సాధించినప్పటికీ, ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో జన సురాజ్ పార్టీ పేరును ఇతర పార్టీల జాబితాలో చేర్చకుండా 'ఇతరుల' కేటగిరీలో చూపించడం సోషల్ మీడియాలో చర్చనీయాంశమైంది. మొత్తం మీద, సీట్లు గెలవకపోయినా నిరుద్యోగం, వలసలు వంటి నిజమైన సమస్యలపై దృష్టి సారించిన జన సురాజ్ పార్టీ.. బీహార్ రాజకీయాల్లో బలమైన పునాది వేసుకుందని చెప్పవచ్చు.

# సౌదీ ప్రమాదంలో చనిపోయిన హైదరాబాద్ వాసుల గుర్తింపు

**మరణించిన వారిలో 16 మంది పాతబస్తీ వాసులే**

**మల్లేపల్లి బజార్ ఘాట్ లో విషాద ఛాయలు**

**ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా మక్కా యాత్రకు వెళ్లారని అధికారుల వివరణ**



సౌదీ అరేబియాలో తెల్లవారుజామున జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 42 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో మరణించిన వారిలో ఎక్కువ మంది హైదరాబాద్ వాసులేనని సమాచారం. మృతుల్లో నగరానికి చెందిన వారు 16 మంది ఉన్నారని, వారంతా పాతబస్తీలోని మల్లేపల్లి బజార్ ఘాట్ కు చెందిన వారేనని అధికారులు తెలిపారు. దీంతో మల్లేపల్లి బజార్ ఘాట్ లో విషాద ఛాయలు నెలకొన్నాయి.ఓ ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా వీరంతా మక్కా యాత్రకు వెళ్లినట్లు అధికారులు తెలిపారు. తెల్లవారుజామున మక్కా నుంచి మదీనా వెళుతుండగా వారు ప్రయాణిస్తున్న బస్సు ఎదురుగా వచ్చిన డీజిల్ ట్యాంకర్ ను ఢీ కొట్టింది. దీంతో మంటలు ఎగిసిపడ్డాయని, ప్రయాణికులు తేరుకునేలోపే వారిని మంటలు చుట్టుముట్టాయని సమాచారం. బదర్ - మదీనా ప్రాంతంలో ఈ ఘోరం చోటుచేసుకుంది. కాగా, ఈ ప్రమాదంలో మరణించిన 42 మందిలో 20 మంది మహిళలు, 11 మంది చిన్నారులు ఉన్నారు.

**మృతులు..**

మల్లేపల్లి బజార్ ఘాట్‌కు చెందిన రహీమున్నీసా, రహమత్ బీ, షెహనాజ్ బేగం, గౌసియా బేగం, కదీర్ మహ్మద్, మహ్మద్ మౌలానా, షోయబ్ మహ్మద్, సోహైల్ మహ్మద్, మస్తాన్ మహ్మద్, పర్వీన్ బేగం, జకియా బేగం, షౌకత్ బేగం, ఫర్హీన్ బేగం, జహీన్ బేగం, మహ్మద్ మంజూరు, మహ్మద్ అలీ.

# బిల్లుల కోసం కాంట్రాక్టర్ బెదిరింపులు

**ఒంగోలులో ఆఫీసు ముందే ఈఈ ఆందోళన**

**ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని ఆవేదన**

**ప్రభుత్వ ఆఫీసు ముందే టెంట్ వేసుకుని మరీ నిరసన చేపట్టిన ఈఈ**

**ఒంగోలు ఆర్ డబ్ల్యూఎస్ ఆఫీసులో 2 నెలల క్రితమే రాక**



పాత బిల్లులు వెంటనే మంజూరు చేయాలని ఓ కాంట్రాక్టర్ బెదిరింపులకు దిగడంతో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భయాందోళనలకు గురయ్యాడు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో తాను పనిచేస్తున్న కార్యాలయం ముందే టెంట్ వేసుకుని నిరసనకు దిగారు. ఒంగోలులోని ఆర్ డబ్ల్యూఎస్ కార్యాలయంలో చోటుచేసుకుంది ఘటన. వివరాల్లోకి వెళితే..గ్రామీణ నీటిపారుదల శాఖలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) గా విధులు నిర్వర్తిస్తున్న నాగేశ్వరరావు ఇటీవల బదిలీపై ఒంగోలు ఆర్ డబ్ల్యూఎస్ కార్యాలయంలో చేరారు. ఆయన ఒంగోలులో బాధ్యతలు చేపట్టి రెండు నెలలే అయింది. అయితే, రామాంజనేయులు అనే కాంట్రాక్టర్ నుంచి తనకు బెదిరింపులు వస్తున్నాయని, పాత బిల్లులు మంజూరు చేయకపోతే చంపేస్తానని ఫోన్ లో బెదిరిస్తున్నాడని నాగేశ్వరరావు వాపోయారు. తన బిల్లులు మంజూరు చేయకుంటే ఫీల్డ్‌లో ఎలా తిరుగుతావో చూస్తానని హెచ్చరించాడట. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఉపయోగం లేకుండా పోయిందని అన్నారు.పరిస్థితి ఇలాగే కొనసాగితే తనను కాంట్రాక్టర్ చంపేస్తాడనే భయం వెంటాడుతోందని ఈఈ నాగేశ్వరరావు ఆందోళన చెందుతున్నారు. రామాంజనేయులు నుంచి తనకు ప్రాణహాని ఉన్నందున అతడిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఒంగోలులోని తన కార్యాలయం ముందే నిరసన దీక్ష చేపట్టారు. కార్యాలయం ముందే ఈఈ ఆందోళనకు దిగడంతో ఈ విషయం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. దీంతో ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. ఈ విషయంపై నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు స్పందిస్తూ.. తమ శాఖ ఉద్యోగి, కాంట్రాక్టర్ మధ్య నెలకొన్న వివాదంపై విచారణ చేపట్టామని, త్వరలోనే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# భారత్‌లో ఆశ్రయం పొందుతూ తొలిసారి నోరువిప్పిన షేక్ హసీనా

**యూనస్ ప్రభుత్వంపై సంచలన ఆరోపణలు**

**మహ్మద్ యూనస్ నిరంకుశ పాలన సాగిస్తున్నారని ఆరోపణ**

**దేశంలో హిందూ, ఇతర మైనారిటీలపై దాడులు జరుగుతున్నాయని ఆందోళన**

**రాబోయే ఎన్నికలు కేవలం ఓ నాటకమని, ప్రజాస్వామ్యానికి ప్రమాదమని వ్యాఖ్య**

**ఉగ్రవాద సంస్థలతో కొత్త ప్రభుత్వం అంటకాగుతోందని తీవ్ర విమర్శలు**



బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా, అధికారం కోల్పోయిన తర్వాత తొలిసారిగా ఓ అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం న్యూఢిల్లీలో రహస్య ప్రాంతంలో ఆశ్రయం పొందుతున్న ఆమె ఎన్డీటీవీకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో మహ్మద్ యూనస్ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బంగ్లాదేశ్ నిరంకుశ పాలన దిశగా జారుకుంటోందని, ఉగ్రవాద సంస్థలతో కలిసి తీవ్రవాదం వైపు మళ్లుతోందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.గతేడాది ఆగస్టు 5న తనను హింసాత్మకంగా అధికారం నుంచి తొలగించారని, విద్యార్థుల నిరసనలను అడ్డం పెట్టుకుని ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులు కుట్ర పన్నాయని హసీనా ఆరోపించారు. తన తండ్రి, జాతిపిత షేక్ ముజిబుర్ రెహ్మాన్ చారిత్రక నివాసాన్ని ధ్వంసం చేయడం ద్వారా విమోచన యుద్ధ స్ఫూర్తిని చెరిపేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఫిబ్రవరిలో జరగబోయే ఎన్నికలు కేవలం నామమాత్రమేనని, అది రాజ్యాంగ విరుద్ధమైన పాలనను చట్టబద్ధం చేసే ఒక బూటకమని ఆమె అభివర్ణించారు. తన అవామీ లీగ్ పార్టీపై నిషేధం విధించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని అన్నారు.యూనస్ అధికారం చేపట్టినప్పటి నుంచి దేశంలో హిందువులు, ఇతర మైనారిటీలపై వ్యవస్థీకృతంగా దాడులు జరుగుతున్నాయని హసీనా తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రభుత్వం వారికి రక్షణ కల్పించడంలో విఫలమవడమే కాకుండా, ఈ దాడులను ప్రోత్సహిస్తోందని విమర్శించారు. తన 15 ఏళ్ల పాలనలో మతసామరస్యాన్ని కాపాడానని గుర్తుచేశారు. ప్రస్తుత కష్టకాలంలో తనకు తాత్కాలిక ఆశ్రయం కల్పించినందుకు భారత ప్రభుత్వానికి, ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. బంగ్లాదేశ్ భవిష్యత్తును ఆ దేశ ప్రజలే నిర్ణయించుకోవాలని, ఈ విషయాన్ని భారత్ అర్థం చేసుకుంటుందని తాను విశ్వసిస్తున్నట్లు చెప్పారు.

# హైదరాబాద్ యాత్రికుల మృతి అత్యంత బాధాకరం

**సౌదీ బస్సు ప్రమాదంపై కేటీఆర్ దిగ్భ్రాంతి**

**మృతుల కుటుంబాలకు కేటీఆర్ ప్రగాఢ సంతాపం ప్రకటన**

**క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**

**కేంద్ర విదేశాంగ శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచన**

**బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలవాలని డిమాండ్**



సౌదీ అరేబియాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన యాత్రికులు మరణించడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ దురదృష్టకర ఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.మక్కా నుంచి మదీనా వెళుతుండగా యాత్రికుల బస్సు ఒక డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో ఈ ఘోర ప్రమాదం జరిగింది. మృతుల్లో ఎక్కువ మంది హైదరాబాద్ వాసులు ఉన్నారన్న సమాచారం ఆందోళన కలిగిస్తోందని కేటీఆర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో సమన్వయం చేసుకుని సహాయక చర్యలను వేగవంతం చేయాలని సూచించారు.ఈ ఊహించని ప్రమాదంలో మరణించిన వారి వివరాలను వీలైనంత త్వరగా గుర్తించాలని, వారి కుటుంబాలకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా నిలవాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. క్షతగాత్రులకు అత్యుత్తమ వైద్య సేవలు అందేలా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఐ

# అమెరికా నుంచి వంటగ్యాస్

**చారిత్రాత్మక ఒప్పందం కుదుర్చుకున్న భారత్**

**ఇంధన భద్రత కోసం కేంద్రం కీలక నిర్ణయం**

**ఏడాదికి 2.2 మిలియన్ టన్నుల వంటగ్యాస్ కొనుగోలు**

**ప్రభుత్వ రంగ చమురు సంస్థలు కుదుర్చుకున్న డీల్**



దేశంలో ఇంధన భద్రతను పటిష్ఠం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. దేశీయ అవసరాల కోసం అమెరికా నుంచి భారీ ఎత్తున లిక్విడ్ పెట్రోలియం గ్యాస్ (ఎల్పీజీ) దిగుమతి చేసుకునేందుకు చారిత్రాత్మక ఒప్పందం కుదిరినట్లు కేంద్ర పెట్రోలియం, సహజవాయువు శాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పురీ తాజాగా ప్రకటించారు. ప్రజలకు అందుబాటు ధరలో వంటగ్యాస్ అందించడమే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా ప్రభుత్వ రంగ చమురు సంస్థలు అమెరికన్ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నాయని హర్దీప్‌సింగ్ పురీ తన ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. ఈ డీల్ ఏడాది పాటు అమల్లో ఉంటుందని, దీని ద్వారా యూఎస్ గల్ఫ్ కోస్ట్ నుంచి ఏటా 2.2 మిలియన్ మెట్రిక్ టన్నుల ఎల్పీజీని భారత్ దిగుమతి చేసుకోనుందని పేర్కొన్నారు. ఇది దేశ వార్షిక ఎల్పీజీ దిగుమతుల్లో దాదాపు 10 శాతానికి సమానమని వివరించారు.భారత ప్రభుత్వ రంగ సంస్థలైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐవోసీ), భారత్ పెట్రోలియం (బీపీసీఎల్), హిందుస్థాన్ పెట్రోలియం (హెచ్‌పీసీఎల్) కొన్ని నెలలుగా అమెరికన్ సంస్థలతో జరిపిన చర్చలు ఫలించడంతో ఈ ఒప్పందం సాకారమైంది. వంటగ్యాస్ సేకరణ మార్గాలను విస్తరించడం ద్వారా దేశ ప్రజలకు నిరంతరాయంగా, సరసమైన ధరలకే ఎల్పీజీని అందించడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని కేంద్రం భావిస్తోంది.ఐ

# ఐబొమ్మ రవి అరెస్ట్ నేపథ్యంలో సజ్జనార్ తో సినీ ప్రముఖుల భేటీ

**హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్‌తో సమావేశమైన సినీ ప్రముఖులు**

**భేటీలో పాల్గొన్న చిరంజీవి, నాగార్జున, రాజమౌళి, దిల్ రాజు**

**సినిమా పైరసీని అరికట్టడంపై ప్రధానంగా చర్చ**



సినీ పరిశ్రమను షేక్ చేసిన ఐబొమ్మ వెబ్ సైట్ నిర్వాహకుడు రవిని పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం రవి రిమాండ్ లో ఉన్నాడు. ఆయనను విచారించేందుకు తమ కస్టడీకి ఇవ్వాలని కోర్టులో పోలీసులు పిటిషన్ వేయబోతున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తో సినీ ప్రముఖులు భేటీ అయ్యారు. సమావేశానికి హాజరైన వారిలో చిరంజీవి, నాగార్జున, ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి, నిర్మాతలు దిల్ రాజు, దగ్గుబాటి సురేశ్ బాబు తదితరులు ఉన్నారు. పోలీసుల పనితీరును ఈ సందర్భంగా సినీ ప్రముఖులు ప్రశంసించారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
మంగళవారం 18 - 11 - 2025

# పరమ శివుడు.. పంచముఖుడు

ఇన్ఫోగ్రాఫిక్



శివుడి రూపాల్లో పంచముఖ స్వరూపం ఒకటి. మామూలుకు భిన్నంగా ఉండే ఈ ఐదు ముఖాల శివుడి రూపం పంచభూతాలకు ప్రతీక. ఇవి శివుడి పంచకృత్యాలైన.. సృష్టి, స్థితి, లయ, తిరోధాన, అనుగ్రహాలను సూచిస్తాయి. అందుకే శివుణ్ని పంచముఖుడు, పంచవక్త్రుడు అని పిలుస్తారు. ఆదిదేవుడి ఐదు ముఖాల విశేషాలను తెలుసుకుందాం.

### సద్యో జాత

అప్పుడే పుట్టిన అని ఈ పదానికి అర్థం. ఇది పశ్చిమ దిశను చూస్తున్నట్టుగా ఉంటుంది. భూ (పృథ్వీ) తత్వానికి సంకేతం. మనిషి సహా మన చుట్టూ ఉన్న కదిలేది, కదలనిదీ అయిన సర్వ సృష్టికీ శివుడే మూలం. ప్రకృతిలోనూ, ప్రాణుల్లోనూ ఉన్నది ఈశ్వరుడే. ఈ సృష్టినీ, అందులోని జీవాన్నీ సమతూకంలో ఉంచేదీ మహేశ్వరుడే.

### వామదేవజి

వామ అంటే ఉత్తర, అందమైన అని అర్థాలు. అలా ఉత్తర దిశగా చూసే ముఖం వామదేవ. ఈ రూపంలో శివుడు సృష్టిని రక్షిస్తాడు. ఇది నీటికి సంకేతం. మన శ్వాసక్రియ, జీర్ణక్రియకు శక్తిని అందించేదీ ఆయనే. జీవులన్నిటికీ ప్రాణావసరమైన గాలి, నీరు, ఆహారం అందించి బతుకును సుసాధ్యం చేసేది కూడా పరమశివుడే.

### అఘోర

ఇది దక్షిణ దిక్కుకేసి చూస్తూ ఉంటుంది. అగ్నికి గుర్తు. విశ్వాన్ని సృష్టించిన విశ్వనాథుడే సర్వాన్నీ నాశనం చేస్తాడు. తనలో కలిపేసుకుంటాడు. అలా సృష్టి చక్రాన్ని తన నియంత్రణలో ఉంచుకుంటాడు. అంటే సృష్టించేదీ, రక్షించేదీ తానే%ా% ముగించేదీ తానే. అఘోర రూపం శివుణ్ని లయకారుడిగా చూపుతుంది. జీవితంలో మార్పు తప్పదని సూచిస్తుంది.

### తత్పురుషజి

ఈ ముఖం తూర్పు దిశగా మళ్లి ఉంటుంది. ఇది తిరోధాన కృత్యానికి సంకేతం. అంటే శివుడే శాశ్వతుడు మనం అనిత్యులం అని తెలుసుకోకుండా మాయలో పడేసేదీ ఆయనే అని తిరోధాన పదానికి అర్థం. ఈ రూపం వాయు తత్వానికి సూచిక. సృష్టికర్త అయిన శివుడే సృష్టిని తన మాయలో మునిగేలా చేసి, జీవులు తమ నిజ స్వరూపం గానీ, పరమశివుడి ఉనికిని గానీ తెలుసుకోకుండా చేస్తున్నాడు. అది తెలుసుకున్న నాడు మోక్షం సిద్ధిస్తుంది.

### ఈశాన

సృష్టి మొత్తానికీ అధిపతి ఈశ్వరుడే అని దీని అర్థం. పైకి చూస్తున్నట్టు ఉండే ముఖం ఈశాన స్వరూపం. ఆకాశ తత్వానికి ప్రతీక అయిన ఈ రూపం శివుడి అనుగ్రహ కృత్యాన్ని సూచిస్తుంది. సృష్టిలో సత్యం, అత్యున్నత జ్ఞానానికి నిలయం తానే అని శివుడు ఈ రూపం ద్వారా తెలియజేస్తాడు. అలా మనల్ని అనుగ్రహిస్తాడు. ఆయన అనుగ్రహం లేకుంటే మనకు ప్రశాంతత, జనన మరణ చక్రం నుంచి విముక్తి లభించవు.

# పొగ తాగడం మానేసిన నెల రోజుల్లోగా శరీరంలో సంభవించే అద్భుతమైన మార్పులు ఇవే..!



పొగ తాగడం ఆరోగ్యానికి హానికరం అన్న సంగతి అందరికీ తెలిసిందే. పొగ తాగడం వల్ల అనేక దుష్పరిణామాలు ఎదురవుతాయి. శరీరంపై తీవ్రమైన నెగెటివ్ ప్రభావం పడుతుంది. అనేక వ్యాధులు వస్తాయి. ముఖ్యంగా గుండె జబ్బులు, క్యాన్సర్ వచ్చే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి. పొగ తాగడం వల్ల చాలా మంది గుండె పోటు, క్యాన్సర్‌తో మరణిస్తున్నారు. ఏటా వీరి సంఖ్య కూడా పెరుగుతోంది. అయితే పొగ తాగడం వల్ల తాగేవారికే కాకుండా వారి పక్కన ఉన్న వారికి కూడా అనారోగ్య సమస్యలు వస్తాయి. ఊపిరితిత్తుల్లో వ్యర్థాలు చేరి క్యాన్సర్ కు కారణం అవుతాయి. కనుక పొగ తాగడం అన్న అలవాటును మానుకోవాల్సి ఉంటుంది. అయితే పొగ తాగడాన్ని మానుకుంటే నెల రోజుల్లోనే శరీరంలో అద్భుతమైన మార్పులు వస్తాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.

### గుండె పోటు రాదు..

పొగ తాగడం మానేసిన వారిలో బీపీ గణనీయంగా తగ్గుతుంది. గుండె కొట్టుకునే వేగం కూడా తగ్గుతుంది. పొగ తాగడం మానేసిన ఏడాదిలోగా గుండె పోటు వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయి. హృదయ సంబంధిత వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. పొగ తాగడం మానేసిన కొన్ని వారాల్లోగా ఊపిరితిత్తులు పూర్తిగా రికవర్ అయ్యే చాన్సులు ఉంటాయి. ఊపిరితిత్తుల్లో ఉండే వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. దగ్గు, ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. ఊపిరితిత్తుల ఆరోగ్యం మెరుగు పడుతుంది. పొగ తాగే వారిలో చాలా మందికి వాసన, రుచి సరిగ్గా తెలియవు. నాసికా రంధ్రాలు, రుచి కళికలు సరిగ్గా పనిచేయవు. కానీ పొగ తాగడం మానేసిన కొద్ది రోజులకు మళ్లీ ఎప్పటిలా అవి పని చేస్తాయి. దీంతో ఆహారం మీద దృష్టి పెడతారు. అలాగే వాసనలకు ప్రభావితం అవుతారు.

### క్యాన్సర్ రిస్క్ తగ్గుతుంది..

పొగ తాగడం వల్ల నోరు, ఆహార నాళం, ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి. కానీ పొగ తాగడం మానేస్తే క్యాన్సర్ వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయి. శరీరంలో ఏవైనా చిన్నపాటి క్యాన్సర్ కణాలు ఉన్నా కూడా తొలగిపోతాయి. మంచి బలవర్ధకమైన ఆహారం తింటే క్యాన్సర్ కణాలను శరీరం నాశనం చేస్తుంది. దీంతో క్యాన్సర్ బారి నుంచి తప్పించుకోవచ్చు. పొగ తాగడం వల్ల దంతాలు, చిగుళ్లు తమ సహజసిద్ధమైన రంగును కోల్పోయి నల్లగా మారుతాయి. అలాగే నోట్లో బ్యాక్టీరియా చేరి నోటి దుర్వాసన వస్తుంది. నోటి క్యాన్సర్ వచ్చే అవకాశాలు కూడా ఉంటాయి. కానీ పొగ తాగడం మానేస్తే ఈ సమస్యలన్నింటి నుంచి తప్పించుకోవచ్చు. దంతాలు, చిగుళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. నోటి దుర్వాసనకు అడ్డుకట్ట వేయవచ్చు.

### రోగ నిరోధక వ్యవస్థకు..

పొగ తాగడం వల్ల వృద్ధాప్య ఛాయలు త్వరగా వస్తాయి. దీంతో చిన్న వయస్సులోనే వృద్ధుల్లా కనిపిస్తారు. అదే పొగ తాగడం మానేస్తే చర్మం లోపల ఉండే వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. దీంతో చర్మం అంతర్గతంగా క్లీన్ అవుతుంది. చర్మంపై ఉండే ముడతలు, మచ్చలు పోయి చర్మం కాంతివంతంగా కనిపిస్తుంది. తిరిగి యవ్వనంగా మారుతారు. పొగ తాగడం వల్ల రోగ నిరోధక వ్యవస్థపై కూడా ప్రభావం పడుతుంది. దీంతో ఇమ్యూనిటీ తగ్గిపోతుంది. ఫలితంగా దగ్గు, జలుబు తరచూ వస్తుంటాయి. అయితే పొగ తాగడం మానేస్తే రోగ నిరోధక వ్యవస్థ కూడా మెరుగ్గా పనిచేస్తుంది. దీంతో సీజనల్ వ్యాధుల నుంచి సురక్షితంగా ఉండవచ్చు. ఇలా పొగ తాగడం మానేసిన నెల రోజుల్లోగా మీరు అద్భుతమైన మార్పులను మీ శరీరంలో గమనించవచ్చు.

# వాస్తు వల్ల కలిసి వస్తుంది అంటారు.. ఎలా వస్తుంది?









వాస్తు వల్ల 'కలిసి వస్తుంది' అంటారు. ఏది కలిసి వచ్చేది? ఎలా వస్తుంది? అది అబద్ధం కాదా? బి. దాశరథి, చెర్లపల్లి. మీరు దేనిని కలిసిరావాలని అనుకుంటున్నారు? డబ్బునా? పదవినా? హోదానా? మీరు చేసే వ్యాపారాన్నా?.. ఇవి ఏవీ శాస్త్రానికి సంబంధించినవి కావు. శాస్త్రం ఉద్దేశం వేరు. మీ కోరికల లిస్టు వేరు. ఎందుకంటే.. మీకుండే కోరిక మరొకరికి ఉండకపోవచ్చు. మీకు ఇష్టమైనది ఇంకొకరికి ఇష్టం కాకపోవచ్చు. ఎందరు వ్యక్తులు.. ఎన్ని ఆలోచనలు. ఒక్కరికోసం, ఒక్కరి మనుగడ కోసం.. ఒక్క డబ్బుకోసం అంటూ ఒకచోట ఆగిపోయే దానిని శాస్త్రం అనడం చాలాతప్పు. వ్యక్తి ముందుగా వికాసం చెందాలి. అతను.. అతనికి అర్థం కావాలి. పని %-% పక్కనే ఫలితం ఉంటుంది. ఏ పనిని బట్టి ఆ ఫలితం తప్పక వస్తుంది. కలిసి రావడం అంటే.. మన అర్హత, మన నిజాయతీ, మన శ్రమ, మన జ్ఞానం (బుద్ధి), మన ప్రయత్నం.. ఇవి ముందు ఉండాలి. ఆ తరువాత ప్రకృతి సహకారం అనే శాస్త్ర అంతరంగం మనకు వేయివిధాలుగా తోడ్పడుతుంది. వంట చేయడానికి మంట ఉండాలి. ఆ మంటకు దైవకృప.. అంటే, నేచర్ సపోర్ట్ చాలా అవసరం. అద్భుతమైన కారు ఉంది. గొప్ప హైవే ఉంది. చక్కని డ్రైవింగ్ స్కిల్స్ ఉన్నాయి. దారిలో వెళ్తుంటే ఒక్కసారిగా తుఫాను %-% భారీ వర్షం %-% పిడుగులు %-% బీభత్సం ఉంటే.. ఏంటి పరిస్థితి? అప్పుడు నడక సాగుతుందా? ఇక్కడ వ్యక్తి ఉన్నాడా? మన మేధాశక్తికి కాలం అనుకూలం కావాలి. ఇది ప్రకృతి చట్టానికి పరిమితం. ఒక నియమం సృష్టిలో ఉంది. అంటే.. ఒక నియంత (రాజకీయపరమైన భావన కాదు) ఉన్నాడు విశ్వానికి. ఆయన చట్టపరిధిలో మన వ్యక్తిత్వం, మన గృహం ఉన్నప్పుడే విజయం! పట్టాలు తప్పనంత వరకే రైలు పరుగు. వ్యక్తిగత ధర్మం %-% కృషి ఉన్నంత వరకే కలిసి రావడం. మా ఇంటికి తూర్పులో ఇతరుల ఇల్లు ఉంది. మేము కాంపౌండు కట్టాలా? వాళ్లకు కాంపౌండు లేదు. ఎదుటివారి ఇంటిని మన హద్దుగా భావించకూడదు. అది వారి సొంతం. ఒక్కోసారి వాళ్ల ఇంటికి మన తూర్పు.. పడమర అవుతుంది. కాబట్టి, వాళ్లు కాంపౌండు కూడా కట్టకపోవచ్చు. అలాంటప్పుడు వారి ఇంటినుంచి వచ్చేవన్నీ మన ఇంటికే చెందుతాయి. ఒక ఇల్లు తన నిత్యవాడకంతో ఎంతో కార్బన్ డై ఆక్సైడ్‌ను విడుదల చేస్తుంది. పోతే.. వాళ్లవాళ్ల ఆహారపు అలవాట్లు ఎలా ఉంటాయో తెలియదు. అలా ఒక ఇంటి విధానం మన తూర్పును కలుషితం చేస్తుంది. తద్వారా మన ఇంటి వాతావరణం అనారోగ్యంగా మారుతుంది. కాబట్టి, ఎవరి హద్దులు వాళ్లు నిర్మించుకోవాలి. మీరు మీ ఇంటి హద్దును బట్టి కనీసం ఆరు అడుగులు ఎత్తు ఉండేలా కాంపౌండును కట్టండి. రెండు ఇండ్ల ప్రహరీల మధ్య స్థలం వదలాలి. అదికూడా మూడు అడుగులు. అయితే, వాళ్ల ఇల్లే వాళ్ల హద్దుమీద కట్టి ఉంటే.. మీరు కూడా మీ హద్దుమీదే కట్టండి. దానివల్ల మన హద్దులతో మన గృహం.. మన వాతావరణంలో ఉంటుంది. మా స్థలానికి ఉత్తరం రోడ్డు, తూర్పు రోడ్డు ఉంది. కానీ, చూసినవాళ్లంతా దిశలేని స్థలం అంటున్నారు. దానిని ఏం చేయాలి? అందులో ఇల్లు కట్టొచ్చా? బి. రవి, తేరాల. అది చక్కని వ్యాపార స్థలం. దిశలు లేని స్థలానికి భూమి బలం యాభై శాతమే ఉంటుంది. మీరు ఉత్తరం ముఖంగా అనుకునే ఆ దిశ.. మీకు ఈశాన్యం అవుతుంది. ఇలాంటి విదిక్కులు వచ్చినప్పుడు మీరు అనుకునే ఉత్తరం (ఈశాన్యం)లో రోడ్డు ఉంటే.. చాలా మంచిది. అలాగని గృహానికి అనుకూలం కాదు. ఏదైనా ఆఫీస్‌కు కానీ, వ్యాపార స్థలంగా కానీ చక్కగా వాడుకోవచ్చు. చాలా ప్రయోజనకర ఫలితాలు ఇస్తుంది. అలాంటివి ఎన్నోచోట్ల యోగిస్తున్నాయి. విదిక్కుల స్థలాల్లో నిర్మాణం చేసినప్పుడు దానికి విధివిధానాలు వేరుగా ఉంటాయి. సంపులు, బోర్లు, సెప్టిక్ ట్యాంక్, ఖాళీ స్థలం వదిలే విధానం, ఆఫీస్ అయితే కూర్చునే పద్ధతి.. అవన్నీ తెలుసుకొని నిర్మాణం చేపట్టండి. మీ ఇష్టం వచ్చినట్టు.. కాని దిశను తూర్పు అని, ఉత్తరం అని నిర్మాణం చేయకండి. దేనిని ఎలా కడితే బాగుంటుందో అలాగే కట్టాలి. ఇంటిలో ఈశాన్యంలో బరువు ఎందుకు వేయకూడదు? ఎక్కడ బరువు పెట్టాలి? మాది వ్యాపారం. స్థలం వాడకం ఎక్కువ. కె. చంద్రయ్య, ఆలేరు. ఎంత వ్యాపారమైనా దేని ప్రాముఖ్యం దానిదే కదా! ఇల్లు ఈశాన్యంలో బరువు వేయకూడదు అంటే.. ఆ దిశను మూయకూడదు అని అర్థం. ఇంటిలో ఎన్నో అవసరాలు ఉండొచ్చు. కొందరు అనేక వస్తువులు పెడతారు. తద్వారా అవి ఆ స్థానాన్ని కప్పేస్తాయి. అయితే, ఈశాన్యం వెలుగుతో ఉండాలి. తూర్పు %-% ఉత్తరాలకు ద్వారాలు, కిటికీలు పెద్దగా పెట్టడంలో ఉద్దేశం కూడా అదే! అది ఎక్కువ ఉదయపు కాంతి వచ్చేందుకు అనుకూలం. దానిని ఏవో బస్తాలు, డబ్బాలు పెట్టి కప్పకూడదు. అసలు మీ ఇల్లు పడమర వీధి ఇల్లా? తూర్పు వీధి ఇల్లా? అనేది తెలపలేదు. తూర్పు వ్యాపార గృహం అయితే.. ఈశాన్యంలోనే షట్టర్లు, ద్వారాలు ఉంటాయి. అప్పుడు మూసే అవకాశమే రాదు. ఇంట్లో కానీ, షాపులో కానీ నైరుతి %-% ఆగ్నేయం %-% వాయవ్యం %-% దక్షిణ %-% పడమర దిశలు వస్తుసామగ్రితో నింపుకోండి. తూర్పు %-% ఉత్తర %-% ఈశాన్యాలను నింపకండి. ఇంటికి అవి శ్వాస నాళాలు.

# పాము కాటు వేస్తే పొరపాటున కూడా ఇలా చేయవద్దు.. ప్రాణాలు పోవచ్చు సుమా..





వర్షాకాలంలో పాములు తమ పుట్టల నుంచి బయటకు వచ్చి.. ఆశ్రయం కోసం పిలవని అతిథులుగా ఇంటిలోకి కూడా చేరుకుంటాయి. ముఖ్యంగా గ్రామీణప్రాంతం వారు ఈ సీజన్ లో పాములతో సహవాసం చేయాల్సిందే. ఒకొక్కసారి పాములు కాటు వేస్తాయి. అయితే ఇలా విషపూరితమైన పాము కాటు వేసిన తర్వాత ప్రతి నిమిషం విలువైనదని గుర్తుంచుకోవాలి. వెంటనే ప్రాథమిక చికిత్స అందించడం వలన ప్రాణాలను కాపాడవచ్చు. వంటింటి చిట్కాలను పాటిస్తూ ఆస్పత్రికి తీసుకెళ్లడంలో ఆలస్యం చేయవద్దు లేదా సమయాన్ని వృథా చేయవద్దు. సరైన సమయంలో చికిత్స అందిస్తే ప్రాణాలు కాపాడవచ్చు. వర్షాకాలంలో ముఖ్యంగా పచ్చదనం ఎక్కువగా ఉండే గ్రామీణ, కొండ ప్రాంతాలలో పాము కాటు కేసులు పెరుగుతాయి. భారతదేశంలో పాము కాటు తీవ్రమైన ప్రజారోగ్య సమస్య. %ఔనూ% నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 4.5 నుంచి 5.4 మిలియన్ల మంది పాములు కాటుకు గురవుతున్నారు. వీటిలో 1.8 నుంచి 2.7 మిలియన్ల మంది మరణిస్తున్నారు. ఈ మరణాలు విషపూరితమైన పాముల కాటు ప్రభావం వల్ల సంభవిస్తున్నాయి. ప్రపంచంలోనే పాము కాటు వలన భారతదేశంలో అత్యధిక మరణాలు సంభవిస్తున్నాయి. భారతదేశంలో పాము కాటు కారణంగా ఏటా దాదాపు 1.2 మిలియన్ల మంది మరణిస్తున్నారు. అంటే ప్రతి సంవత్సరం దాదాపు 58,000 మరణాలు నమోదవుతున్నాయి. భారత్ సీరమ్స్ అండ్ వ్యాక్సిన్స్ లిమిటెడ్, మ్యాన్‌కైండ్ ఫార్మా లిమిటెడ్ ప్రకారం.. భారతదేశంలో 90 శాతం మందిని నాలుగు రకాల పాములే కాటు వేస్తున్నాయి. అంటే కట్లపాము, నాగుపాము, ఇండియన్ కోబ్రా, రస్సెల్స్ వైపర్ వంటి పాములు కాటు వేస్తున్నాయి. ఈ రోజు పాము కరిస్తే తక్షణం ఎలా చికిత్స అందించాలో తెలుసుకుందాం..

### పాము కాటు వేస్తే ఏమి చేయాలంటే

పాము విషం శరీరంలోని అనేక భాగాలను దెబ్బతీస్తుంది. ఇది రక్తస్రావం, పక్షవాతం, మూత్రపిండాల వైఫల్యం, గుండెపోటు, కండరాల విచ్ఛిన్నం, మరణానికి కూడా కారణమవుతుంది. అటువంటి పరిస్థితిలో పాము కరిచిన వెంటనే బాధితుడిని సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లడం చాలా ముఖ్యం. వెంటనే యాంటీ-వెనమ్ ఇవ్వాలి. శరీరంలోని విషం ప్రభావాన్ని తగ్గించి ప్రాణాలను కాపాడుతుంది. ఈ చికిత్స సురక్షితమైనది. పాము కాటు వేసినప్పుడు వంటింటి చిట్కాలను అనుసరిస్తూ బాధితుడికి ఆస్పత్రికి తీసుకుని వెళ్ళడం ఆలస్యం చేస్తే.. అతని పరిస్థితి దిగజారి ప్రాణాలు పోయే అవకాశం కూడా ఉంది.

### పాము కాటుకు ప్రథమ చికిత్స

పాము కాటు వేసిన వెంటనే ఏమి చేయాలంటే.. ముందు భయపడవద్దు. ప్రశాంతంగా ఉండాలి. శరీర కదలికలను తగ్గించాలి. ఎందుకంటే శరీరం కదులుతూ ఉంటే విషం శారీరం అంతా వ్యాపిస్తుంది. బాధితుల శరీరం మీద ఉన్న నగలు లేదా బిగుతుగా ఉండే దుస్తులు ధరిస్తే.. వాటిని వెంటనే తీసివేయండి. పాము కాటు వేసిన భాగాన్ని కిందకు వేలదీయండి. రోగిని ఎడమ వైపుకు పడుకోబెట్టి.. కుడి కాలును వంచి.. తలను చేతితో ఆసరాగా ఉంచాలి. వెంటనే సమీపంలోని ఆసుపత్రికి వెళ్ళండి.

### పాము కాటు తర్వాత పొరపాటున కూడా ఈ పనులు చేయవద్దు

కాటు వేసినప్పుడు కల్గిన గాయాన్ని కడగకండి. కరిచిన భాగంపై గట్టిగా కట్టు కట్టకండి. మంచు లేదా చల్లని వస్తువులను పూయకండి. గాయాన్ని కోయకండి లేదా విషం నోటితో పీల్చకండి. మద్యం లేదా కెఫిన్ ఉన్న వస్తువులను తినకండి. సొంతంగా మందులు తీసుకోకండి. ఎక్కువగా నడవడం లేదా పరిగెత్తడం మానుకోండి. పామును చంపడానికి లేదా పట్టుకోవడానికి ప్రయత్నించకండి. వంటింటి చిట్కాలపై ఆధారపడకండి.

### ఏ విషయాలను గుర్తుంచుకోవాలంటే

గ్రామీణ ప్రాంతాల్లోనే ఎక్కువగా పాము కాటు కేసులు నమోదు అవుతాయి. దాదాపు 60-80% కేసులలో పాములు పాదాల మీద లేదా చీలమండలపై కాటు వేస్తాయి. పొలాల్లో పనిచేసేటప్పుడు ఎల్లప్పుడూ బూట్లు ధరించండి. ఇళ్లలో దీపాలు వెలిగించండి. పాములు రాకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచండి. వర్షాకాలంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోండి.

## వీకెండ్ టూర్ ప్లాన్ చేస్తున్నారా..? హైదరాబాద్ నుండి వన్ డే ట్రిప్..

# ఈ టూర్‌తో బోలెడంతా ఆరోగ్యం మీ సొంతం..!







అనంతగిరి హిల్స్.. హైదరాబాద్‌కు అతి చేరువలో ఉన్న అత్యంత అందమైన కొండ ప్రాంతాల్లో ఇది ఒకటి. ఈ ప్రదేశం దట్టమైన అడవులు, జలపాతాలు, కాఫీ తోటలు, పచ్చని లోయలతో నిండి ఉంటుంది. నగర జీవన హడావిడి నుండి దూరంగా, ప్రకృతి సౌందర్యంలో మునిగిపోవాలనుకునే వారికి అనువైన గమ్యస్థానం. హైదరాబాద్‌కు చాలా దగ్గర ఉంటుంది. కాబట్టి..రోడ్డు మార్గంలో వెళితే సుమారు 2-2.5 గంటల ప్రయాణంలో ఇక్కడికి చేరుకోవచ్చు. ఒక్క రోజులో ఈ ట్రిప్ ఎంజాయ్ చేసి రావొచ్చు. వికారాబాద్ జిల్లాలోని ఈ అనంతగిరి కొండలు దట్టమైన అడవులు, కొండలతో నిండి ఉంటుంది. ఇక్కడ ట్రెక్కింగ్ చేయడానికి చాలా అనుకూలమైన ప్రదేశాలు ఉన్నాయి. అనంత పద్మనాభ స్వామి ఆలయం నుండి కొండ శిఖరం వరకు ట్రెక్కింగ్ చేయడం ప్రతి ఒక్కరికీ మర్చిపోలేని అనుభూతినిస్తుంది. . ఈ ట్రెక్కింగ్ సమయంలో.. మీరు పురాతన గుహలు, చిన్న చిన్న జలపాతాలు, సుందరమైన దృశ్యాలు కనువిందు చేస్తాయి. అందమైన అనంతగిరి కొండల్లో ఆధ్యాత్మికతకు నిలయమైన పద్మనాభ ఆలయం కూడా ఉంటుంది. ఎటుచూసిన పచ్చటి ఔషధ మొక్కలు మంచి సువాసనను వెదజల్లుతుంటాయి. అందుకే సీజన్ ఏదైనా సరే.. వేలాది మంది పర్యాటకులు అనంతగిరి అందాలను చూసేందుకు ఇక్కడకు వస్తుంటారు. మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యాన్ని కూడా ప్రసాదిస్తున్నాయి. అనంతగిరి హిల్స్‌లో చిన్న చిన్న జలపాతాలు, వ్యూ పాయింట్లు కూడా ఉన్నాయి. ఇక్కడి వచ్చే పర్యాటకులకు ఫోటోలు తీసుకునేందుకు అద్భుతమైన ప్రదేశాలు. ఇక సూర్యాస్తమయ దృశ్యాలు ఇక్కడ నుండి చూడటానికి అద్భుతంగా ఉంటాయి. అనంతగిరి కొండలపై మానవాళికి ఉపయోగపడే ఎన్నో రకాల ఔషధ గుణాలు కలిగిన మొక్కలు సహజ సిద్ధంగా పెరుగుతున్నాయి. వీటి సంరక్షణకు ఫారెస్టు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అనంతగిరికి వచ్చే దారిలో 1200 ఎకరాల విస్తీర్ణంలో ఔషధ వనాన్ని నిర్మించారు. సుమారు 30 రకాల ఔషధ మొక్కలను అక్కడ ప్రత్యేకించి నాటారు. ఇకపోతే, అనంతగిరి హిల్స్‌కు హైదరాబాద్ నుండి 163 రోడ్డు మార్గం ద్వారా సులభంగా చేరుకోవచ్చు. రోడ్డు ఇరుపక్కలా పచ్చని పొలాలు, చిన్న గ్రామాలు, కొండల మధ్య గుండా వెళుతుంది. మీరు సొంత వాహనంలో లేదా టాక్సీ ద్వారా కూడా ఇక్కడికి ప్రయాణించవచ్చు. బస్సు సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. కానీ సౌలభ్యం కోసం కారు లేదా బైక్ ఉత్తమం. అంతేకాదు.. వర్షాలు పడ్డాయి. పచ్చగా మారి మరింత అందంగా కనిపిస్తుంటుంది..అందుకే ఇప్పుడే అనంతగిరి హిల్స్ ట్రిప్‌కి ప్లాన్ చేసుకోండి.

# కొండదిగుతున్న బంగారం.. ఒకేరోజు తగ్గిన రూ 5 వేలు ధర




బంగారం కొండదిగుతున్నది. రికార్డుల మీద రికార్డుల బద్దలు కొట్టిన పుత్తడి గడిచిన పక్షం రోజుల్లో భారీగా పతనమైంది. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ పడిపోవడంతోపాటు అమెరికా షట్‌డౌన్ ముగియడం, ఇప్పట్లో వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలు లేవని ఫెడరల్ రిజర్వు సంకేతాలివ్వడంతో బంగారం ధరలు భారీగా పడిపోయాయి. రూ.1.21 లక్షలకు పడిపోయిన తులం విలువబంగారం కొండదిగుతున్నది. రికార్డుల మీద రికార్డుల బద్దలు కొట్టిన పుత్తడి గడిచిన పక్షం రోజుల్లో భారీగా పతనమైంది. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ పడిపోవడంతోపాటు అమెరికా షట్‌డౌన్ ముగియడం, ఇప్పట్లో వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలు లేవని ఫెడరల్ రిజర్వు సంకేతాలివ్వడంతో బంగారం ధరలు భారీగా పడిపోయాయి. దేశ రాజధాని న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో పదిగ్రాముల బంగారం శనివారం ఒకేరోజు రూ.5000 తగ్గి రూ.1,21,895కి దిగొచ్చింది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర శుక్రవారం ఒకేరోజు 127 డాలర్లు పడిపోవడం కూడా గోల్డ్ ధర తగ్గడానికి ప్రధాన కారణమని బులియన్ వర్తకులు పేర్కొన్నారు.రూ.8 వేలు దిగొచ్చిన కిలో వెండిబంగారంతోపాటు వెండి ధరలు దిగొచ్చాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు నిలిచిపోవడంతో కిలో వెండి ఏకంగా రూ.8,700 తగ్గి రూ.1,53,720కి తగ్గింది. కోమెక్స్ మార్కెట్లో ఔన్స్ వెండి 5.56 శాతం తగ్గి 50.21 డాలర్లకు పడిపోవడం కూడా మరో కారణం.భవిష్యత్తులో డిమాండ్ అంతంతేప్రస్తుతం తగ్గుముఖం పట్టిన బంగారం భవిష్యత్తులో డిమాండ్ అంతంత మాత్రంగానే ఉండనున్నదని విశ్లేషకులు అంటున్నారు. స్వల్పకాలంపాటు బంగారం ధరలు దిద్దుబాటుకు గురికావచ్చుని అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. దేశీయంగా పండుగ సీజన్ కూడా ముగియడం, ఇప్పట్లో పెళ్లిళ్లు కూడా లేకపోవడంతో డిమాండ్ గణనీయంగా పడిపోయే ప్రమాదం ఉన్నదని వారు హెచ్చరిస్తున్నారు.

# ఎఫ్‌డీఐల ఆకర్షణలో తెలంగాణ టాప్




విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) ఆకర్షించడంలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నదని పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్ చెప్పారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) ఆకర్షించడంలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నదని పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్ చెప్పారు. ఎఫ్‌డీఐలు ఆకర్షించిన రాష్ట్రాల జాబితాలో తెలంగాణ ఆరో స్థానంలో నిలిచినట్టు తెలిపారు.హైదరాబాద్‌లో సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ (సెస్) సెమినార్ హాలులో సెస్, తెలంగాణ ఎకనామిక్ అసోసియేషన్ (టీఈఏ) సంయుక్త ఆధ్వర్యంలో భారతదేశంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు-తెలంగాణపై ప్రత్యేక దృష్టి' అనే అంశంపై జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. ఎఫ్‌డీఐని ఆకర్షించడంలో కేంద్రం, రాష్ట్రాల మధ్య సహకార విధానం ఉండాలని సూచించారు.

# నిధుల సేకరణలో ఐసీఎల్ ఫిన్‌కార్ప్




దేశీయ నాన్-బ్యాంకింగ్ ఆర్థిక సేవల సంస్థ(ఎన్‌బీఎఫ్‌సీ) ఐసీఎల్ ఫిన్‌కార్ప్ మరోసారి నాన్-కన్వర్టబుల్ డిబెంచర్లను జారీ చేసింది. ఈ నెల 17న ప్రారంభంకానున్న ఎన్‌సీడీ ఇష్యూ..ఈ నెల 28న ముగియనున్నదని పేర్కొంది. దేశీయ నాన్-బ్యాంకింగ్ ఆర్థిక సేవల సంస్థ(ఎన్‌బీఎఫ్‌సీ) ఐసీఎల్ ఫిన్‌కార్ప్ మరోసారి నాన్-కన్వర్టబుల్ డిబెంచర్లను జారీ చేసింది. ఈ నెల 17న ప్రారంభంకానున్న ఎన్‌సీడీ ఇష్యూ..ఈ నెల 28న ముగియనున్నదని పేర్కొంది. రూ.1,000 విలువ కలిగిన ఇష్యూలో కొనుగోలుదారుడు కనీసంగా 10 ఎన్‌సీడీలు కొనుగోలు చేయాల్సివుంటుంది. 13, 24, 36,60, 70 నెలల కాలపరిమితితో ఈ ఎన్‌సీడీలను ఎంచుకోవచ్చును. వీటిపై కనిష్ఠంగా 10.50 శాతం వార్షిక వడ్డీని ఆఫర్ చేస్తున్న సంస్థ..గరిష్ఠంగా 12.62 శాతం వడ్డీని చెల్లించనున్నది.ఇలా సేకరించిన రూ.100 కోట్ల నిధులను బంగారం తాకట్టుపై రుణాలు ఇవ్వడానికి వినియోగించనున్నట్టు కంపెనీ సీఎండీ కేజీ అనిల్ కుమార్ వెల్లడించారు. ప్రస్తుతం సంస్థ కేరళతోపాటు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిశా, గుజరాత్, బెంగాల్, గోవాల్లో కార్యకలాపాలు అందిస్తున్నట్టు, త్వరలో ఢిల్లీ, రాజస్థాన్‌కు విస్తరించనున్నట్టు ప్రకటించారు.

# నాట్కో ప్రాఫిట్ డౌన్ ప్రముఖ ఫార్మా దిగ్గజాల్లో ఒకటైన నాట్కో ఫార్మా నిరాశాజనక ఆర్థిక ఫలితాలు




ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికిగాను సంస్థ రూ.517.9 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.676.5 కోట్ల లాభంతో పోలిస్తే 23.44 శాతం తగ్గింది. ప్రముఖ ఫార్మా దిగ్గజాల్లో ఒకటైన నాట్కో ఫార్మా నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికిగాను సంస్థ రూ.517.9 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.676.5 కోట్ల లాభంతో పోలిస్తే 23.44 శాతం తగ్గింది. ఆర్‌అండ్‌డీ ఖర్చులు అధికం కావడం, ఉద్యోగులకు బోనస్ చెల్లింపులు జరపడం వల్లనే లాభాల్లో గండిపడిందని పేర్కొంది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.1,371.1 కోట్ల నుంచి రూ.1,363 కోట్లకు పడిపోయింది.నిర్వహణ ఖర్చులు రూ.616.7 కోట్ల నుంచి రూ.848.30 కోట్లకు పెరిగినట్టు సంస్థ బీఎస్‌ఈకి సమాచారం అందించింది. మరోవైపు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిగాను రూ.2 ముఖ విలువ కలిగిన ప్రతిషేరుకు రూ.1.50 మధ్యంతర డివిడెండ్‌ను సంస్థ ప్రకటించింది.

# ఐటీ షేర్లకు గడ్డుకాలం.. అదే బాటలో విద్యుత్ రంగం

## నిఫ్టీ ఇండెక్స్‌లో 27 శాతం వరకు క్షీణించిన షేర్లు

## గత ఏడాదిగా ఇన్ఫోసిస్, టీసీఎస్ స్టాక్స్ భారీ పతనం



ఐటీ రంగ షేర్లు గడ్డుకాలాన్ని ఎదుర్కొంటున్నాయి. గడిచిన ఏడాదికాలంలో ఐటీ రంగ షేర్లు భారీగా పతనం చెందాయి. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాలు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న వివాదాస్పద నిర్ణయాలతో దేశీయ ఐటీ సంస్థలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయి. న్యూఢిల్లీ, నవంబర్ 15: ఐటీ రంగ షేర్లు గడ్డుకాలాన్ని ఎదుర్కొంటున్నాయి. గడిచిన ఏడాదికాలంలో ఐటీ రంగ షేర్లు భారీగా పతనం చెందాయి. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాలు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న వివాదాస్పద నిర్ణయాలతో దేశీయ ఐటీ సంస్థలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయి. దీంతో దేశీయ ఐటీ కంపెనీల షేర్లు నేల చూపులు చూస్తున్నాయి. ప్రధానంగా ఐటీ దిగ్గజాలైన ఇన్ఫోసిస్, టీసీఎస్, టెక్ మహీంద్రా, విప్రోతోపాటు ఇతర సంస్థల షేర్లు కిందకు పడిపోతున్నాయి. ప్రధాన సూచీల్లో ఒకటైన నిఫ్టీ ఇండెక్స్‌లో ఐటీ రంగ సూచీలు భారీగా పతనం చెందింది.వీటితోపాటు పవర్, ఆటోమొబైల్ రంగానికి చెందిన షేర్లు కూడా పతనం చెందాయి. కానీ, ఫైనాన్షియల్ రంగ షేర్లు మాత్రం అంచనాలకుమించి రాణించాయి. నిఫ్టీ ఇండెక్స్‌లో 9.91 శాతం వాటా కలిగిన ఐటీ రంగ సూచీల్లో ఇన్ఫోసిస్ అత్యధికంగా 4.53 శాతంవాటా కలిగివుండగా, టీసీఎస్‌కు 2.65 శాతం ఉన్నది. మిగతా వాటా హెచ్‌సీఎల్ టెక్నాలజీ, విప్రో, టెక్‌మహీంద్రాలకుఉన్నది. గతేడాదికాలం లో ఇన్ఫోసిస్ షేరు 18 శాతం పతనం చెందగా, టీసీఎస్ 27 శాతం చొప్పునపతనంచెందాయి.అదే బాటలో విద్యుత్ రంగంఐటీ రంగంతోపాటు విద్యుత్ రంగ షేర్లు కూడా గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. నిఫ్టీ ఇండెక్స్‌లో 2.27శాతం వాటా కలిగిన ఈ రంగ షేర్లలో 20 శాతం వరకు తగ్గాయి. వీటిలో పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టీపీసీ, కోల్ ఇండియా షేర్లు 19 శాతం వరకు తగ్గాయి. మరోవైపు,ఆర్థికరంగషేర్లు కదంతొక్కాయి. నిఫ్టీ 50 ఇండెక్స్‌లో అత్యధికంగా ఆర్థిక సేవల రంగ షేర్లకు 36.33 శాతం వాటా కలిగివుండగా, ఆయిల్ అండ్ గ్యాస్ 10.12 శాతం, ఆటో-ఆటో కంపొనెంట్ 6.8 శాతం, ఎఫ్‌ఎంసీజీ 6.7 శాతంగా ఉన్నాయి. ఆటోమొబైల్ రంగ షేర్లలో టాటా మోటర్స్ అత్యధికంగా 49 శాతం పతనం చెందింది. కన్స్యూమర్ డ్యూరబుల్, టెలికం రంగ షేర్లు లాభపడ్డాయి.మెరిసిన షేర్లు ఇవే..ఆర్థిక రంగ షేర్లు లాభపడ్డాయి. వీటిలో బజాజ్ ఫైనాన్స్ 48 శాతం రిటర్ను పంచగా.. ఎస్బీఐ లైఫ్ 28 శాతం, కొటక్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు రెండంకెల వృద్ధిని నమోదు చేసుకున్నాయి. వీటితోపాటు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎస్బీఐలు కూడా మెరుగైన పనితీరు కనబరిచాయి. వచ్చే ఏడాదిలో కూడా నిఫ్టీ ఇండెక్స్ ప్రతికూల వృద్ధిని నమోదు చేసుకోనున్నదని అవుట్‌లుక్‌లో పేర్కొంది. అంతర్జాతీయంగా ఉద్రిక్త పరిస్థితులునెలకొనడం, 5-7% మధ్యలో వృద్ధి పరిమితంకానున్నట్టు వెల్లడించింది.

# ఐసీఐసీఐ బ్యాంక్ మినిమం బ్యాలెన్స్ రూ.50వేలకు పెంపు- ఆ కస్టమర్లకు మాత్రమే!




ఐసీఐసీఐ బ్యాంక్ ఖాతాదారులకు అలర్ట్?- అకౌంట్? మినిమం బ్యాలెన్స్? పెంపు- మరి వడ్డీ రేట్లు పరిస్థితి ఏంటిదేశంలో రెండో అతిపెద్ద రుణదాత అయిన ఐసీఐసీఐ బ్యాంక్? ఆగస్టు 1 నుంచి ఖాతాదారులు తమ అకౌంట్?లో ఉంచాల్సిన మినిమం యావరేజ్? బ్యాలెన్స్?ను పెంచింది. వాటి పూర్తి వివరాలు మీ కోసం లేదా ఆ తరువాత ఐసీఐసీఐ బ్యాంకులో పొదుపు ఖాతా తెరిచిన మెట్రో, పట్టణ ప్రాంతాల ఖాతాదారులు నెలవారీగా రూ.50,000 మినిమం యావరేజ్? బ్యాలెన్స్? ఉండేలా చూసుకోవాలి. ఒకవేళ వారి ఖాతాలో నెలవారీ సగటు బ్యాలెన్స్ లేకపోతే జరిమానాలుచెల్లించాల్సి వస్తుంది.పాతకస్టమర్లసంగతేం టి?ఐసీఐసీఐ బ్యాంక్తన వెబ్?సై ట్?లో ఉంచిన తాజా నోటిఫికేషన్? ప్రకారం, పాత కస్టమర్ల కనీస సగటు బ్యాలెన్స్? రూ.10,000గానే ఉంది. అయితే సెమీ-అర్బన్ ప్రాంతాల్లోని కొత్త కస్టమర్లు రూ.25,000 వరకు కనీససగటుబ్యాలెన్స్?ను నిర్వహించాల్సి ఉంటుంది. అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని కొత్త ఖాతాదారులు కూడా నెలవారీ మినిమం బ్యాలెన్స్? కింద రూ.10,000 నిర్వహించాల్సి ఉంటుంది. అయితే గ్రామీణ, సెమీ-అర్బన్ ప్రాంతాల్లోనిపాతకస్టమర్లుమాత్రంమినిమంయావరేజ్బ్యా లెన్స్?గా రూ.5,000ఉంచితేసరిపోతుం ది.పెనాల్టీలు జిఒకవేళ ఎవరైనా ఖాతాదారుడు తన అకౌంట్?లో కనీస సగటు బ్యాలెన్స్?ను ఉంచకపోతే, వారిపై 6 శాతం లేదా రూ.500, వీటిలో ఏది తక్కువ అయితే, అది జరిమానాగా విధించబడుతుంది.ఇవి ఉచితం!ఐసీఐసీఐ బ్యాంక్? తమ ఖాతాదారులకు 3 కాంప్లిమెంటరీ నగదు డిపాజిట్లను ఉచితంగా అనుమతిస్తుంది. కానీ ఆ తరువాత చేసే ప్రతి లావాదేవీకి రూ.150 చెల్లించాల్సి ఉంటుంది. ఐసీఐసీఐ బ్యాంక్ అకౌంట్?కు సంబంధించిన సంచిత విలువ పరిమితి (కుములేటివ్? వాల్యూ లిమిట్?) నెలకు రూ.1 లక్ష.భారీగా తగ్గిన వడ్డీ రేట్లు2025ల ఏప్రిల్?లో ఈ ప్రైవేట్ బ్యాంక్? తన పొదుపు ఖాతాలపై ఇచ్చే వడ్డీ రేటును 0.25 శాతం తగ్గించింది. దీనితో రూ.50 లక్షల వరకు డిపాజిట్లు ఉన్న సేవింగ్స్? బ్యాంక్? ఖాతాలపై ఇప్పుడు 2.75 శాతం వడ్డీ మాత్రమే వస్తుంది.ఐసీఐసీఐ బ్యాంక్ ఖాతాదారులు నెలకు 3 సార్లు మాత్రమే కాంప్లిమెంటరీగా నగదు ఉపసంహరణలు చేసుకోవడానికి వీలవుతుంది. ఇక థర్డ్ పార్టీ క్యాష్ డిపాజిట్? కింద రూ.25,000 వరకు చేసుకోవచ్చు. ఇది అన్ని పొదుపు ఖాతాలకు వర్తిస్తుంది.ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, మన దేశంలో చాలా బ్యాంకులు మినిమం బ్యాలెన్స్?ను తగ్గించడమో, లేదా పూర్తిగా ఆ నియమాన్ని తొలగించడమో చేస్తున్నాయి. కానీ ఐసీఐసీఐ బ్యాంక్ మాత్రం అందుకు విరుద్ధంగా, మినిమం యావరేజ్ బ్యాలెన్స్?నుపెంచింది.పైగాపెనాల్టీలు కూడా వేస్తోంది.భారతదేశంలో అతిపెద్ద బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్?బీఐ) 2020లోనే మినిమం బ్యాలెన్స్ నియమాన్ని రద్దు చేసింది. మన దేశంలోనిచాలా ్యాంకుల్లో, ఖాతాదారులు నిర్వహించాల్సిన మినిమం బ్యాలెన్స్ రూ.2000 నుంచి రూ.10,000 మధ్యలో ఉన్నాయి.

# సెకండ్ హ్యాండ్ స్కూటర్ కొంటున్నారా అయితే వీటిని కచ్చితంగా చెక్ చేయాల్సిందే!



సాధారణంగా కొంత మంది కొత్త స్కూటర్ కొనడానికి డబ్బుల్లేక పాతది కొనుగోలు చేస్తుంటారు. అయితే స్కూటర్ కొనుగోలు చేసేటప్పుడు ఇంజిన్?, బ్రేకులు, టైర్లు ఇలా అన్ని సరిగ్గా పనిచేస్తున్నాయా? లేదా? అని తనిఖీ చేసుకుంటారు. అయితే ఈ స్టోరీలో సెకండ్ హ్యాండ్ స్కూటర్ కొనేటప్పుడు గుర్తుంచుకోవాల్సిన జాగ్రత్తలు, చిట్కాలు ఏంటో తెలుసుకుందాం.ప్రతిదీ తనిఖీ చేయండిచాలా మంది సెకండ్ హ్యాండ్ స్కూటర్ కొనడానికి ఆన్?లైన్ పోర్టల్ లేదా ఏదైనా వన్ యూజ్డ్ వెహికల్ డీలర్?షిప్ వద్ద వెతుకుతారు. అయితే మీరు మీకు తెలిసినవారి దగ్గర సెకండ్ హ్యాండ్ స్కూటర్ ఉందేమో తెలుసుకోండి. అలాగే బహుళ వెబ్?సైట్లు, ఆన్ లైన్ ఫోరమ్స్?లోనూ సెర్చ్ చేయండి. మీ దగ్గర్లోని మెకానిక్ గ్యారేజీలో మీకు కావాల్సిన సెకండ్ హ్యాండ్ స్కూటర్స్ ఉన్నాయోమో తనిఖీ చేయండి. స్కూటర్?ను అమ్మాలనుకుంటున్న వ్యక్తి మెకానిక్?కు తెలిసి ఉండొచ్చు. మీ ఫ్రెండ్స్ సర్కిర్, బంధువులను ఒకసారి అడగండి. వారి తమ వాహనాన్ని అమ్మాలను చూస్తే మీకు కొంత ధర కూడా తగ్గొచ్చు.స్కూటర్ ఫిజికల్ కండిషన్విక్రేత పోస్ట్ చేసిన లేదా మీకు పంపిన స్కూటర్ ఫొటోలపై మాత్రమే మీరు ఆధారపడవద్దు. పగటి పూట స్కూటర్?ను మీరే తనిఖీ చేయడానికి విక్రేతను వ్యక్తిగతంగా కలవండి. స్కూటర్ ఫిజికల్ కండిషన్?ను చెక్ చేయండి. మెటల్ బాడీ మీద గీతలు, పగిలిన ప్యానెల్స్ ఉన్నాయోమో ఒకసారి తనిఖీ చేసుకోవడం ముఖ్యం. ముఖ్యంగా ప్లాస్టిక్ బాడీ స్కూటర్స్ విషయంలో ప్యానెల్ల స్క్రూ ఫాస్టెనింగ్ పాయింట్లను మరింత క్షుణ్ణంగా పరిశీలించండి.అండర్ సీట్ స్టోరేజ్?ను తనిఖీ చేయడానికి సీటును ఓపెన్ చేయండి. అండర్ సీట్ స్టోరేజ్ బిన్ సురక్షితంగా ఉందో లేదో తనిఖీ చేసుకోండి. ఆయిల్ రిజర్వాయర్ క్యాప్ నుంచి ఏదైనా ఆయిల్ ఓవర్ ఫ్లో ఉందో లేదో చూసుకోండి. సీట్ లాక్ మెకానిజం సజావుగా పనిచేస్తుందో తెలుసుకోండి. రీడింగ్ కోసం ఓడోమీటర్?ను తనిఖీ చేయడం ముఖ్యం.బ్రేక్ లివర్లలో ఏవైనా స్కఫ్ మార్కులు, వంపులు ఉన్నాయా అని తనిఖీ చేయండి. మీరు వాటిని ఆపరేట్ చేసినప్పుడుఅవిచాలావదులుగా అనిపిస్తాయో లేదో చూడండి. థ్రాటిల్?ను చెక్‌చేయండి.స్కూటర్‌మెయిన్ స్టాండ్?ను వేసి ఫ్రంట్ వీల్?ను లేపండి. అప్పుడు అది ఊగితే టైర్ ఆకారంలో లేదని, అరిగిందని తెలుస్తుంది. అలాగే, అది ఏవైనా కీచు శబ్దాలు వస్తే వీల్ బేరింగ్?లలో సమస్య ఉందని తెలుసుకోవచ్చు. బ్రేక్ కాలిపర్ చుట్టూ, ముందు ఫోర్క్ చుట్టూ ఏవైనా తాజా ఆయిల్ మరకలు ఉన్నాయా అని పరిశీలించండి.ఇంజిన్ చెకింగ్‌స్కూటర్ ఇంజిన్ చుట్టూ ఆయిల్ లేదా గ్రీజు మరకలు ఉన్నాయోమో సరిచూసుకోండి. ఇంజిన్?ను స్టార్ట్ చేయండి. అప్పుడు ఏమైనా సౌండ్ వస్తుందో లేదో గ్రహించండి. ఇంజిన్ ఒకే ప్రయత్నంలో స్టార్ట్ బటన్?తో స్టార్ట్ అయిందా? పలుసార్లు క్లిక్ చేస్తే స్టార్ట్? అయ్యిందో పరిశీలించండి. ఒకటికన్నా ఎక్కువసార్లు క్లిక్ బటన్ నొక్కినప్పుడు స్టార్ట్ అయితే ఇంజిన్ స్టార్టర్ మోటార్ లేదా బ్యాటరీలో సమస్య ఉన్నట్లు. ఇంజిన్ ఆజిల్?ను కూడా చెక్ చేసుకోండి.స్కూటర్ హిస్టరీసాధారణంగా భారతదేశంలో చాలా మంది తమ వాహనాల పూర్తి సర్వీస్ హిస్టరీని ఉంచరు. కానీ మీరు కొనబోయే స్కూటర్?కు ఏయే సర్వీసింగ్ జరిగిందో తెలుసుకోవాలంటే ఆఖరి రెండు సర్వీసింగ్ బిల్లులను అడగండి. ప్రస్తుత బైక్ ఇన్సూరెన్స్ ఎంతకాలం చెల్లుబాటు అవుతుందో తెలుసుకోవడానికి బీమా డాక్యుమెంటేషన్?ను తనిఖీ చేయండి. సాధారణంగా బ్యాటరీని ప్రతి మూడేళ్లకు ఒకసారి మార్చాలి. అందుకే బ్యాటరీని చివరిగా ఎప్పుడు మార్చారని తెలుసుకునేందుకు బ్యాటరీ వారంటీ కార్డును చూపించమని అడగండి. స్కూటర్ మీ రాష్ట్రం వెలుపల నుంచి వచ్చినట్లయితే యజమాని ఎన్‌ఓసీ పూర్తి చేశాడో లేదో తనిఖీ చేయండి. స్కూటర్?కు చెల్లుబాటు అయ్యే పీయూసీ సర్టిఫికేట్ కలిగి ఉందో చెక్ చేసుకోండిటెస్ట్ రైడ్‌మీరు కొనాలనుకుంటున్న స్కూటర్?ను ఓసారి నడపండి. అప్పుడు దాని లోటుపాట్లు మీకు కొంతవరకు తెలుస్తాయ. రైడింగ్ చేస్తున్నప్పుడు ఇంజిన్ ఎలా ఉందో కొంతమేరు మీకు అవగాహన వస్తుంది. బ్రేక్?లు సరిగ్గా పనిచేస్తాయో లేదో తెలిసిపోతుంది. స్కూటర్ ఒక వైపునకు లాగుతుందా? ఫ్రంట్ వీల్ అకస్మాత్తుగా షేక్ అవుతుందో లేదో గమనించడం ముఖ్యం. మీకు తెలిసిన మెకానిక్, మోటార్ ఫీల్డ్?లో అనుభవం ఉన్న నిపుణులకు మీరు కొనబోయే స్కూటర్?ను చూపించండి. వారిని ఓ సారి రైడ్?కు తీసుకెళ్లి స్కూటర్ పికప్?ను తనిఖీ చేయమనండి.

# డెబిట్ కార్డు లేకుండా కు వెళ్లిపోయారా? తొందరపడొద్దు ఈ ట్రిక్స్‌తో ఈజీగా విత్‌డ్రా చేసుకోవచ్చు!




ఒచాలాసార్లు మనం డెబిట్ కార్డు లేకుండానే ఏటీఎం సెంటర్‌కు వెళ్లిపోతుంటాం. హడావుడిలో, ఏవో ఆలోచనల్లో పడి డెబిట్ కార్డును ఇంట్లోనేమర్చిపోతుంటాం. ఈవిధంగా ఏటీఎం సెంటర్‌కు వెళ్లినా, మనం ఎంచక్కా డబ్బులను త్‌డ్రా చేసుకోవచ్చు. డెబిట్ కార్డుతో పనే లేదు. అదెలాగో తెలియాలంటే ఈ కథనాన్నిఇప్పుడేచదివేయం డి.ఖాతాదారులకుగొప్పవెసులుబా టుబ్యాంకింగ్ టెక్నాలజీ కొత్త రెక్కలు తొడుగుతున్న కాలమిది. సరికొత్త సాంకేతికతబ్యాంకులఖాతాదారులక ఎన్నో కొత్త సౌకర్యాలను తెచ్చిపెట్టింది. డబ్బులను డిపాజిట్ చేయడం దగ్గరి నుంచి విత్ డ్రా చేసుకోవడం దాకా ప్రతీచోటా సూపర్ ఫాస్ట్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఏటీఎం సెంటర్ అనగానే మనకు మొదట గుర్తుకొచ్చేది డెబిట్ కార్డు. అయితే దాని అవసరమే లేకుండా డబ్బులను విత్‌డ్రా చేసుకునే గొప్ప వెసులుబాటును బ్యాంకులు మనకు కల్పిస్తున్నాయి. ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ, పంజాబ్ నేషనల్ బ్యాంక్, యూకో బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ వంటి ప్రముఖ బ్యాంకులన్నీ తమ ఖాతాదారులకు ఈ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చాయి. డెబిట్ కార్డు లేకుండా ఏటీఎం నుంచి డబ్బులను విత్‌డ్రా చేయాలంటే మన చేతిలో కార్డు లేకుండానే ఏటీఎం సెంటర్‌కు వెళ్లిపోతుంటాం. హడావుడిలో, ఏవో ఆలోచనల్లో పడి డెబిట్ కార్డును ఇంట్లోనే మర్చిపోతుంటాం. ఈవిధంగా ఏటీఎం సెంటర్‌కుస్మార్ట్‌ఫోన్, అందులో ఏదైనా యూపీఐ యాప్ లేదా బ్యాంకు యాప్ యాక్టివ్‌గా ఉంటే సరిపోతుంది.




# శివ రీ రిలీజ్.. రెండు రోజుల్లోనే ఆల్‌టైమ్ వసూళ్లు!

నాగార్జున- ఆర్జీవీ కాంబోలో వచ్చిన కల్ట్ మూవీ శివ. తెలుగు సినీ ఇండస్ట్రీ గతిని మార్చేసిన ఈ చిత్రమిది. 1989లో థియేటర్లలో రిలీజైన ఈ మూవీతోనే రాం గోపాల్ వర్మ డైరెక్టర్‌గా ఎంట్రీ ఇచ్చారు. ఈ కల్ట్ మూవీని మరోసారి ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. అన్నపూర్ణ స్టూడియోస్ స్థాపించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ సినిమాను రీ రిలీజ్ చేశారు. ఈ మూవీని తాజాగా 4కె వర్షన్‌లో రీ రిలీజ్ చేశారు మేకర్స్. ఈనెల 14న వచ్చిన ఈ చిత్రం కోసం నాగ్ ఫ్యాన్స్ ఒక్కసారిగా థియేటర్లకు క్యూ కట్టారు. దీంతో తొలిరోజే ఈ చిత్రం ఏకంగా రూ.2.5 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. సరికొత్త 4కె వర్షన్‌లో రిలీజైన ఈ మూవీ రెండు రోజుల్లోనే రూ.3.95 కోట్ల కలెక్షన్స్ రాబట్టింది. ఈ విషయాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ సోషల్ మీడియా ద్వారా పంచుకుంది. అప్పట్లోనే రూ.4 కోట్లు రాబట్టిన శివ.. రీ రిలీజ్‌లోనూ సత్తా చాటడం చూస్తుంటే ఈ సినిమా క్రేజ్ ఏంటో అర్థమవుతోంది. మరి ఈ వీకెండ్ అయ్యేసరికి 'శివ' ఇంకెన్ని కోట్లు కలెక్షన్ సాధిస్తుందో వేచి చూడాల్సిందే.



# నందమూరి అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్.. 3డీ ఫార్మాట్‌లో 'అఖండ 2'

నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'అఖండ 2' ఈ మూవీ గురించి చిత్ర బృందం సినీ అభిమానులకు ఒక ఆసక్తికరమైన అప్‌డేట్‌ను అందించింది. తాజాగా నిర్వహించిన 'అఖండ 2' బిగ్ రివీల్ ప్రెస్‌మీట్‌లో చిత్ర నిర్మాతలు మాట్లాడుతూ ఈ సీక్వెల్‌ను సాధారణ 2డీ వెర్షన్‌తో పాటు 3డీ ఫార్మాట్‌లో కూడా విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. భారతీయ చలనచిత్ర పరిశ్రమలోనే గొప్ప అనుభూతిని పంచే సినిమాల్లో 'అఖండ 2' ఒకటిగా నిలవనుంది. 3డీ ఫార్మాట్‌లో ఈ సినిమాను చూడటం ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని ఇస్తుంది అని టీమ్ ధీమా వ్యక్తం చేసింది. బోయపాటి మార్క్ భారీ యాక్షన్ సీక్వెన్స్‌లు 3డీలో మరింత అద్భుతంగా ఉంటాయని అభిమానులు ఆశిస్తున్నారు. బాలకృష్ణ హీరోగా బోయపాటి శ్రీను తెరకెక్కిస్తున్న ఈ చిత్రం, గతంలో సంచలనం సృష్టించిన 'అఖండ'కు సీక్వెల్‌గా వస్తోంది. ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# మరోసారి థియేటర్స్‌లో 'ఆవారా'

ప్రస్తుతం సినీ ఇండస్ట్రీలో రీరిలీజ్ ట్రెండ్ జోరుగా సాగుతోంది. స్టార్ హీరోల సినిమాలతోపాటు చిన్న హీరోల మూవీస్ కూడా థియేటర్లలో రీరిలీజ్ అవుతూ ఎంతో పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంటున్నాయి. కొన్ని చిత్రాలు రిలీజ్ సమయంలో కంటే రీరిలీజ్‌లో మరింత ఎక్కువ వసూళ్లు సాధించి అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాయి. ఇలా రీరిలీజ్ సినిమాలు ఎంజాయ్ చేస్తున్నా సిని లవర్స్‌కు ఇప్పుడు మరో గుడ్ న్యూస్ అందింది. మ్యూజికల్ హిట్‌గా నిలిచిన 'ఆవారా' చిత్రం రీరిలీజ్ అయ్యేందుకు సిద్ధం అవుతోంది. కార్తీ, తమన్నా జంటగా నటించిన ఈ చిత్రానికి ఎన్. లింగుస్వామి దర్శకత్వం వహించారు. 2010లో విడుదలైన 'ఆవారా' మ్యూజికల్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచి, యూత్‌ను కట్టిపడేసిన సాంగ్స్‌తో ఇప్పటికీ గుర్తుండిపోతోంది. ఈ పాటలు ఇంకా చెవుల్లో మార్మోగుతూనే ఉంటాయి. బాక్సాఫీస్ వద్ద మ్యూజికల్ హిట్‌గా రికార్డులు సృష్టించిన 'ఆవారా' మరోసారి ప్రేక్షకుల ముందుకు రానుంది. 'ది ఎవర్ రిఫ్రెషింగ్ లవ్ స్టోరీ ఆవారా... నవంబర్ 22న తిరిగి థియేటర్లలో! మ్యూజికల్ హిట్‌ను మరోసారి ఎంజాయ్ చేయండి' అంటూ విడుదల చేసిన పోస్టర్లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.





# నాకు పర్సనల్ ఫోన్ నంబర్ లేదు

తెలంగాణలోని వనపర్తి సంస్థానికి చెందిన అదితీ రావు హైదరీ ప్రస్తుతం హీరోయిన్‌గా తెలుగు, తమిళ, హిందీ సినిమాలు చేస్తోంది. హీరో సిద్ధార్థ్‌ని పెళ్లి చేసుకుని ప్రస్తుతం ఫ్యామిలీ లైఫ్ ఎంజాయ్ చేస్తోంది. అయితే ఈమె పేరు చెప్పి ఓ వ్యక్తి.. పలువురు ఫొటోగ్రాఫర్స్‌ని మోసం చేస్తున్నాడు. ఇది అదితీ దృష్టికి వచ్చేసరికి స్వయంగా దీని గురించి సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టి హెచ్చరించింది. 'వాట్సాప్‌లో నా పేరుతో ఎవరో ఓ వ్యక్తి.. ఫొటోషూట్స్ కోసం పలువురు ఫొటోగ్రాఫర్స్‌కి మెసేజులు చేస్తున్నాడు. కొందరు వ్యక్తులు ఈ విషయాన్ని నా దృష్టికి తీసుకొచ్చారు. అయితే అది నేను కాదు. ఇలా నేను మెసేజ్ చేయను. చెప్పాలంటే నాకు వ్యక్తిగత ఫోన్ నంబర్ ఏం లేదు. నా టీమ్ ద్వారా నేను సంప్రదిస్తాను. కాబట్టి ఆ నంబర్ నుంచి మెసేజులు ఏమైనా వస్తే స్పందించొద్దు' అని అదితీ రావ్ హైదరీ తన ఇన్ స్టాలో పోస్ట్ పెట్టింది. సదరు మోసగాడి నంబర్ కూడా వెల్లడించింది. 2006 నుంచి అదితీ సినిమాలు చేస్తోంది. తెలుగు, తమిళ, మలయాళ, మరాఠీ, హిందీ భాషల్లో నటించింది. టాలీవుడ్‌లో 'సమ్మోహనం' ఈమెకు తొలి మూవీ. తర్వాత అంతరిక్షం, వీ, మహాసముద్రం చిత్రాల్లో నటించింది. 'సమ్మోహనం'తో హిట్ కొట్టినప్పటికీ మిగిలనవన్నీ ఫెయిల్ అయ్యాయి. 'మహాసముద్రం'లో నటిస్తున్న టైంలో హీరో సిద్ధార్థ్‌తో అదితీ ప్రేమలో పడింది. తర్వాత మూడేళ్ల పాటు ప్రేమించుకుని 2024లో వీళ్లిద్దరూ ఒక్కటయ్యారు.




# కొరగజ్జ మరో కాంతార కానుందా..? ఫస్ట్ లుక్‌తో సూపర్ హైప్

గ్రామీణ సంస్కృతి, ఆచారాల నేపథ్యంలో సాగే కథతో తెరకెక్కిన కాంతార బాక్సాఫీస్ వద్ద ఏ స్థాయిలో హిట్‌గా నిలిచిందో తెలిసిందే. కన్నడ నాట నుంచి పలు భాషల్లో విడుదలై పాన్ ఇండియా బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. ఇప్పుడు మళ్లీ అలాంటి టచ్ ఇస్తూ శాండల్‌వుడ్ నుంచి మరో సినిమా రాబోతుంది. అదే 'కొరగజ్జ' కన్నడ, మలయాళం, హిందీ, తెలుగు, తమిళ్, తులు భాషల్లో రాబోతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు కబీర్ బేడీ కింగ్ ఆఫ్ ఉడయవరగా కనిపించబోతుండగా.. భవ్య, శృతి కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇటీవలే విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. కాంతార సినిమాను గుర్తు చేస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో లీడ్ క్యారెక్టర్ కొరగజ్జ థీమ్‌ను ప్రతిబింబించేలా సరికొత్త గెటప్‌లో కనిపిస్తూ.. కొరగజ్జ మరో కాంతార కాబోతుందని హింట్ ఇచ్చేస్తుంది. ఈ చిత్రానికి గోపీసుందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. ఈ మూవీలోని అన్ని పాటలను డైరెక్టర్ కమ్ రైటర్ సుధీర్ అత్తావర్ రాయడం విశేషం. కర్ణాటక తులునాడులో పూజింపబడే దైవం 'కొరగజ్జ' కథతో ఈ సినిమా రాబోతుంది. సుధీర్ అత్తవర్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని త్రివిక్రమ్ సాఫల్య నిర్మిస్తున్నారు. రీసెంట్‌గా కర్ణాటకలోని మంగళూరులో ఆడియో లాంచ్ చేశారని తెలిసిందే. 'కాంతార' తరహాలో గ్రామీణ సంస్కృతి, ఆచారాలు కలబోసిన దైవగాథ ఇదని, ప్రేక్షకుల్లో ఆధ్యాత్మిక భావాలు పెంపొందించేలా ఉంటుందని డైరెక్టర్ సుధీర్ అత్తావర్ క్లారిటీ కూడా ఇచ్చాడు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332